teenmaardesk@gmail.com

RNI no TELTEL/2021/86151

# తీన్మార్

నేటి వాస్తవాలు...

తెలుగు దిన పత్రిక

ములుగు | సంపుటి : 04 | సంచిక : 159 | చీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | శుక్రవారం | 5 డిసెంబర్ 2025 | పేజీలు : 08 | వెల ‘ 5

Published rom Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar, Nizamabad, Adilabad.





## కొత్త హంగులతో సైబరాబాద్ పోలీస్ వెబ్‌సైట్

ప్రజలకు సేవలు మరింత సులభతరం చేసేలా మార్పులు

యథావిధిగా వెబ్‌సైట్‌ను వాడుకోవచ్చున్న డీసీపీ సుధీంద్ర

.. వివరాలు 2లో



# రైల్లో కర్పూరం వెలిగిస్తే జైలుకే

### శబరిమల యాత్రికులకు దక్షిణ మధ్య రైల్వే హెచ్చరిక

### పూజల పేరుతో నిప్పు వెలిగిస్తే రూ. 1,000 జరిమానా

### మూడేళ్ల వరకు జైలు శిక్ష పడే అవకాశం

రైళ్లలో కర్పూరం వెలిగిస్తే కఠిన శిక్షలు ఉంటాయని దక్షిణ మధ్య రైల్వే అధికారులు చెబుతున్నారు. ముఖ్యంగా శబరిమలకు వెళ్లే యాత్రికులు రైలులో పూజ సందర్భంగా కర్పూరం వెలిగించకూడదని సూచిస్తున్నారు. రైల్వే నిబంధనల ప్రకారం ఇది నేరమని వివరించారు.



02



## ఏసీబీకి చిక్కిన ల్యాండ్ రికార్డ్స్ ఏడీ

ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో శ్రీనివాస్ అరెస్ట్

ఆరు చోట్ల ఏకకాలంలో అధికారుల సోదాలు

మైహెూం భుజాలో ప్లాట్, కిలోన్నర బంగారం గుర్తింపు

.. వివరాలు 2లో




# అలైడ్ హెల్త్ కోర్సులకు ఎంసెట్ చెల్లదు

నీట్ తప్పనిసరి..

ఎన్సిఎహెచ్పి కీలక నిర్ణయం

2026-27 విద్యా సం. నుంచి అమల్లోకి కొత్త నిబంధనలు

రాష్ట్ర స్థాయి ప్రవేశ పరీక్షలకు ఇక కాలం చెల్లినట్లే

**దేశంలో అలైడ్ అండ్ హెల్త్‌కేర్ రంగంలో కీలక మార్పులు చేపట్టిన నేషనల్ కమిషన్ ఫర్ అలైడ్ అండ్ హెల్త్‌కేర్ ప్రొఫెషన్స్ (ఎన్.సి.ఎ.హెచ్.పి) కీలక నిర్ణయం తీసుకుంది. 2026-27 విద్యాసంవత్సరం నుంచి పలు అండర్‌గ్రాడ్యుయేట్ అలైడ్ అండ్ హెల్త్‌కేర్ కోర్సుల్లో ప్రవేశానికి నీట్ తప్పనిసరి అని స్పష్టం చేసింది.**

తెలంగాణ బ్యూరో, డిసెంబర్ 04 (తీన్మార్ న్యూస్):ఇకపై ఇంటర్ లేదా సమానమైన అర్హతతో ఈ కోర్సులు చేయాలనుకునే విద్యార్థులు, ఆయా కోర్సుల ప్రత్యేక అర్హత ప్రమాణాలతో పాటు నీట్‌లో అర్హత సాధించాల్సిందేనని కమిషన్ తెలిపింది. గత నెల విడుదల చేసిన కేంద్ర ప్రభుత్వ ఉత్తర్వులపై తాజాగా ఎన్.సి.ఎ.హెచ్.పి స్పందించిం ది. ఇప్పటివరకు అలైడ్


మిగతా 2 లో

## 87 లోన్ యాప్స్‌పై నిషేధం

### కేంద్రం సంచలన నిర్ణయం

ఐటీ చట్టం 69A సెక్షన్ కింద అనధికారిక యాప్స్ బ్లాక్

ప్రజల భద్రత దృష్ట్యా కఠిన నిర్ణయం తీసుకున్న శాఖ




02



## ఎక్కడి గొంగళి అక్కడే

ఎనిమిదేళ్లుగా కడుతూనే ఉన్నారు

ఉప్పల్ ఫ్లై ఓవర్ పనుల జాప్యంపై కవిత ఆగ్రహం

ట్రాఫిక్ కష్టాలపై ‘జనం బాట’లో భాగంగా ఫ్లై ఓవర్ పరిశీలన

.. వివరాలు 2లో

## గ్లోబల్ సమ్మిట్‌కు ఉచిత ఎంట్రీ

- సామాన్యులకు గుడ్ న్యూస్
- డిసెంబర్ 10 నుంచి 13 వరకు సందర్శకులకు అనుమతి
- ఎంజీబీఎస్, జేబీఎస్ నుంచి ఉచిత బస్సులు



02

## హిల్ టాప్ జీవోతో 5 లక్షల కోట్ల భూ దందా

### కాంగ్రెస్ సర్కార్‌పై కేటీఆర్ సంచలన ఆరోపణలు

జీడిమెట్ల పారిశ్రామిక వాడలో పర్యటించి హమాలీలతో చర్చ

రూ. 174 కూలీతో కుటుంబం గడవడం కష్టమన్న హమాలీలు



హైదరాబాద్, డిసెంబర్ 04 (తీన్మార్ న్యూస్): కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిన కొత్త హిల్టప్ జీవోతో 5 లక్షల కోట్ల భూ కుంభకోణానికి తెరలేపిందని బీఆర్ఎస్ ఆరోపిస్తున్న విషయం తెలిసిందే. ఈ హిల్టప్ జీవోకు వ్యతిరేకంగా భూ కుంభకోణాన్ని ఎండగట్టేందుకు బీఆర్ఎస్ పార్టీ నిరసనలకు

మిగతా 2 లో




## చలాన్లపై డిస్కౌంట్ ఉందా..?

నమ్మకండి.. అది ఫేక్ న్యూస్

100% రాయితీ అంటూ సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం

హైదరాబాద్, డిసెంబర్ 04 (తీన్మార్ న్యూస్): ఒక్కసారిగా సోషల్ మీడియా చూసి చలాన్లపై భారీ డిస్కౌంట్ వచ్చిందట 100% రాయితీ కూడా ఇస్తారట! అని నమ్మితే పప్పులో కాలేసినట్లే. ట్రాఫిక్ చలాన్లపై భారీ తగ్గింపుల పేరుతో తిరుగుతున్న ఈ ప్రచారం

మిగతా 2 లో



06

## పుతిన్‌కు ప్రధాని అపూర్వ స్వాగతం.. రష్యా ఫిదా

- ఎయిర్‌పోర్టుకు స్వయంగా వెళ్లి వెల్‌కమ్ చెప్పిన మోడీ
- ప్రధాని రాకను ఊహించలేదన్న రష్యా అధ్యక్ష కార్యాలయం



## ఆదిలాబాద్‌కు ఎర్ర బస్సు కాదు.. ఎయిర్ బస్సు తెస్తా

ఏడాది తిరిగే లోపు ఎయిర్‌పోర్టు పనులు ప్రారంభిస్తాం: సీఎం

ఆదిలాబాద్ అభివృద్ధి నా బాధ్యత.. త్వరలోనే మళ్లీ వస్తా

ఆదిలాబాద్, డిసెంబర్ 04 (తీన్మార్ న్యూస్): ప్రజా పాలన విజయోత్సవాల్లో భాగంగా ఆదిలాబాద్ జిల్లా ఆదిలాబాద్ పట్టణంలో పలు అభివృద్ధి పనులకు ముఖ్యమంత్రి

మిగతా 2 లో

## ఏపీపీ పరీక్ష వాయిదాకు హైకోర్టు నిరాకరణ

డిసెంబర్ 14న యథాతథంగా పరీక్ష

వాయిదా వేయాలన్న పిటిషన్ కొట్టివేత





# రైల్లో కర్పూరం వెలిగిస్తే జైలుకే

సికింద్రాబాద్, డిసెంబర్ 04 (తీన్మార్ న్యూస్): రైళ్లలో కర్పూరం వెలిగిస్తే కఠిన శిక్షలు ఉంటాయని దక్షిణ మధ్య రైల్వే అధికారులు చెబుతున్నారు. ముఖ్యంగా శబరిమలకు వెళ్లే యాత్రికులు రైలులో పూజ సందర్భంగా కర్పూరం వెలిగించకూడదని సూచిస్తున్నారు. రైల్వే నిబంధనల ప్రకారం ఇది నేరమని వివరించారు. రైళ్లలో కర్పూరం వెలిగిస్తే రూ.1,000 వరకు జరిమానా, లేదా మూడేళ్ల వరకు జైలు శిక్ష లేదా రెండు శిక్షలు ఉంటాయని హెచ్చరించారు. శబరిమల రైళ్లలో భక్తులు కర్పూరం వెలిగిస్తున్నట్లు తమకు ఫిర్యాదులు అందినట్లు అధికారులు తెలిపారు. ప్రయాణికుల భద్రత దృష్ట్యా రైళ్లలో కర్పూరాన్ని వెలిగించడం నిషేధమన్నారు. రైలులో అగ్గిపుల్ల వెలిగించినా నేరమేనని చెప్పారు. ఇలాంటి చర్యలపై ప్రయాణికులు టోల్‌ఫ్రీ నంబరు 182కు ఫోన్ చేసి, సమాచారం అందించాలని ఓ ప్రకటనలో కోరారు.



# గ్లోబల్ సమ్మిట్‌కు ఉచిత ఎంట్రీ




హైదరాబాద్, డిసెంబర్ 04 (తీన్మార్ న్యూస్): తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా రంగారెడ్డి జిల్లా మహేశ్వరం, మిరా□న్‌పేటలో డిసెంబర్ 8, 9వ తేదీల్లో టీ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. ఈ సమ్మిట్‌ను దావోస్ సమ్మిట్ తరహాలో అంతర్జాతీయ ప్రమాణాలతో నిర్వహించాలని సీఎం రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. ఈ సదస్సు ద్వారా తెలంగాణ తన బ్రాండ్ ఇమేజ్‌ను పెంచుకోవాలని, భవిష్యత్ అభివృద్ధికి ప్రణాళికలు రూపొందించాలని లక్ష్యంగా పెట్టుకుంది. ప్రపంచవ్యాప్తంగా 500 కంటే ఎక్కువ పెద్ద కంపెనీలు, 2000 పైగా వ్యాపారవేత్తలు, నాయకులు, నిపుణులు ఈ సదస్సుకు హాజరవుతారని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో తెలంగాణ ప్రజలకు ప్రభుత్వం శుభవార్త చెప్పింది. తెలంగాణ గ్లోబల్ సమ్మిట్‌కు సామాన్యులకూ ప్రవేశం కల్పించింది. ఈ నెల 10 నుంచి 13 వరకు అందరికీ ఉచిత ప్రవేశం కల్పించారు. ప్రతిరోజూ ఎంజీబీఎస్, జేబీఎస్, కూకట్‌పల్లి, చార్మినార్ ఎల్బీనగర్ నుంచి సమ్మిట్‌కు ఉచిత బస్సులు సైతం ఏర్పాటు చేశారు.

# ఎక్కడి గొంగళి అక్కడే

హైదరాబాద్, డిసెంబర్ 04 (తీన్మార్ న్యూస్): తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఉప్పల్ ఫ్లై ఓవర్ నిర్మాణ పనులను పరిశీలించి పనుల ఆలస్యానికి కారణాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉప్పల్ ఫ్లై ఓవర్ ను 8 ఏళ్లుగా కడుతూనే ఉన్నారని అన్నారు. ప్రభుత్వాలు మారుతున్నా కానీ ఉప్పల్ ప్రజల పరిస్థితి మారటం లేదని విమర్శించారు. ఈ అంశంపై తాను శాసన మండలిలో ప్రశ్నిస్తే మంత్రి కోమటి రెడ్డి స్పందించారని త్వరలోనే సమీక్ష చేసి పూర్తి చేస్తామని హామీ ఇచ్చారన్నారు. ఆ తర్వాత కాంట్రాక్టర్ ను మార్చారో లేదో తెలియదు కానీ ఎక్కడి గొంగళి అక్కడే అన్నట్లు ఉందన్నారు. జాగృతి జనం బాటలో భాగంగా ఈ సమస్యను ప్రభుత్వం దృష్టికి తేవటానికి ఇక్కడకు వచ్చామని చెప్పారు. ఘట్కేసర్ వరకు ప్రజలకు ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా ఉండేందుకు ఈ ఫ్లై ఓవర్ నిర్మిస్తున్నారని అన్నారు. 8 ఏళ్లుగా కడుతున్నారంటే ప్రజల పట్ల ప్రభుత్వాలకు ఏమాత్రం చిత్తశుద్ధి ఉందో తెలుస్తోందని ఎద్దేవా చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య కో ఆర్డినేషన్ లేకపోవటం కారణంగానే ఆలస్యమవుతోందని చెప్పారు. కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ప్రత్యేక శ్రద్ధ తీసుకొని పనులు పూర్తి చేయించాలని కోరారు. ఈ ప్రాంత ఎంపీ ఈటల రాజేందర్ ఇక్కడకు వచ్చి పరిస్థితిని చూడాలన్నారు. సెంట్రల్ ప్రాజెక్ట్ కనుక బీజేపీ ఎంపీ ప్రత్యేకంగా శ్రద్ధ పెట్టాలని అన్నారు. స్థానిక ఎమ్మెల్యే కూడా ఇక్కడకు వచ్చి నిరసన తెలిపి వెంటపడి పనులు చేయించాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో త్వరితగతిన పనులు పూర్తి చేయాలని, లేదంటే మా సంస్థ తరఫున మేమే ప్రభుత్వం వెంట పడి పనులు చేయిస్తామని వ్యాఖ్యానించారు.

# అలైడ్ హెల్త్ కోర్సులకు "ఎంసెట్" చెల్లదు

మొదటి పేజీ తరువాయి

అండ్ హెల్త్‌కేర్ విభాగంలో 13 అండర్‌గ్రాడ్యుయేట్, పోస్ట్‌గ్రాడ్యుయేట్ కోర్సుల వివరాలను నోటిఫై చేసింది. ఇవన్నీ 2026–27 విద్యా సంవత్సరం నుంచి అమల్లోకి రానున్నాయి. కమిషన్ రాబోయే రోజుల్లో మరిన్ని కొత్త కరిక్యులమ్స్ ను విడుదల చేయనుంది. 2021లో అమల్లోకి వచ్చిన ఎన్.సి.ఎ.హెచ్.పి చట్టం ప్రకారం, ప్రతి కోర్సుకు అవసరమైన అర్హతలు కొత్త కరిక్యులమ్ లోనే పొందుపరచబడ్డాయి. వీటిలో ఎక్కువ శాతం కోర్సుల్లో నీట్ అర్హతను తప్పనిసరి నిబంధనగా పేర్కొన్నారు. అదే సమయంలో, 'పారామెడికల్' అనే పదాన్ని నిలిపివేసి, దాని స్థానంలో ప్రొఫెషనల్‌గా ఆమోదించిన "అలైడ్ అండ్ హెల్త్‌కేర్" అనే పదాన్ని ఉపయోగించాలని కూడా కమిషన్ సూచించింది. ఇక ఫిజియోథెరపీ, ఆప్టోమెట్రీ, న్యూట్రిషన్ అండ్ డైటెటిక్స్, డయాలిసిస్ టెక్నాలజీతో పాటు పలు థెరపీ ఆధారిత కోర్సుల్లో ప్రవేశానికి కూడా నీట్ తప్పనిసరి అయింది. దేశవ్యాప్తంగా అలైడ్ హెల్త్ ఎడ్యుకేషన్‌లో నాణ్యత పెంచడం, ప్రవేశ విధానాలను ఒకే తరహాలో అమలు చేయడం లక్ష్యంగా ఈ మార్పులు తీసుకొచ్చారు. దీంతో ఇకపై రాష్ట్రాల్లో ఎంసెట్ తరహా ప్రవేశపరీక్ష నుంచి అలైడ్ హెల్త్ సైన్సెస్ కు ప్రవేశాలకు దాదాపు మార్గం మూసుకుపోయినట్లే.




### డాక్టర్ ఓకే కానీ

మరోవైపు కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖతో కలిసి తీసుకున్న మరో ముఖ్య నిర్ణయం ప్రకారం ఫిజియోథెరపీ గ్రాడ్యుయేట్లు ఇప్పుడు తమ పేరుకు ముందు 'డాక్టర్' అనే బిరుదును ఉపయోగించవచ్చని అయితే తప్పనిసరిగా వారి పేరు తర్వాత వెంటనే 'పీటీ' (ఫిజియోథెరపిస్ట్) అనే సఫిక్స్‌ను ఉంచాల్సి ఉంటుంది. తద్వారా వారిని మెడికల్ డాక్టర్లు లేదా పీహెచ్‌డీ డాక్టర్ల నుంచి వేరుగా గుర్తించేందుకు అవకాశం ఉంటుంది.

# కొత్త హంగులతో సైబరాబాద్ పోలీస్ వెబ్‌సైట్




హైదరాబాద్, డిసెంబర్ 04 (తీన్మార్ న్యూస్): మెయింటెనెన్స్, అప్ గ్రేడ్ పనుల కారణంగా తాత్కాలికంగా నిలిపివేయబడిన సైబరాబాద్ పోలీస్ వెబ్ సైట్ తిరిగి అందుబాటులోకి వచ్చింది. ప్రజలకు పోలీసు సేవలను మరింత సులభతరం చేయడం, భద్రత పెంపు వంటి కొత్తఅప్డేట్లతో వెబ్ సైట్ తిరిగి ప్రారంభమయింది. సైబరాబాద్ పోలీసుల అధికారిక వెబ్‌సైట్ ప్రజలకు అందుబాటులో ఉందని సైబరాబాద్ ఎస్బీ& ఇన్‌ఛార్జ్ సైబర్ క్రైమ్స్ డీసీపీ వై.వి.ఎస్. సుధీంద్ర తెలిపారు. నవంబర్ 15 నుంచి వెబ్ సైట్ మెయింటెనెన్స్, అప్‌గ్రేడ్ పనుల కారణంగా తాత్కాలికంగా అందుబాటులో లేదన్నారు. అత్యవసర సాంకేతిక నిర్వహణ, భద్రతను పెంచేందుకు చేపట్టిన పనుల కారణంగానే వెబ్ సైట్ డౌన్‌టైమ్ జరిగిందని ఆయన తెలిపారు. ప్రస్తుతానికి www.cyberabadpolice.gov.in పోలీస్ వెబ్ సైట్ పూర్తిస్థాయిలో ప్రజలకు అందుబాటులో ఉందన్నారు. ప్రజలు సమాచారం, వివిధ సేవలు కోసం సైబరాబాద్ పోలీసుల అధికారిక వెబ్‌సైట్‌ను ఇకపై యథావిధిగా వినియోగించుకోవచ్చని డీసీపీ సూచించారు.

# ఆదిలాబాద్‌కు "ఎర్ర బస్సు కాదు.. ఎయిర్ బస్సు తెస్తా"

మొదటి పేజీ తరువాయి

రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేశారు. అనంతరం బహిరంగ సభలో పాల్గొని మాట్లాడారు. ప్రజలు తెచ్చుకున్న ప్రజా ప్రభుత్వం రెండేళ్లు పూర్తిచేసుకుంది. సంక్షేమం–అభివృద్ధి రెండు కళ్లుగా భావించి ముందుకు వెళ్తున్నాం.. రెండేళ్ల నుంచి ఒక్క రోజు కూడా సెలవు తీసుకోకుండా పనిచేస్తున్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. చిన్న వయసులోనే నాకు ప్రజలు గొప్ప అవకాశం ఇచ్చారని తెలిపారు. వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి రాజకీయాలకు అతీతంగా పనిచేస్తానని హామీ ఇచ్చారు. గత ప్రభుత్వం పదేళ్ల పాటు ప్రభుత్వ కార్యక్రమాలకు విపక్ష ఎమ్మెల్యేలను అనుమతించలేదని గుర్తుచేశారు. సచివాలయంలో రాకుండా కూడా అడ్డుకున్నారు. అన్నీ గమినంచిన ప్రజలు ఓటును ఆయుధంగా మార్చి నిరంకుశ ప్రభుత్వాన్ని దింపారు ప్రజా ప్రభుత్వాన్ని గెలిపించుకున్నారని అన్నారు. ప్రజల నమ్మకాన్ని ఎక్కడా వమ్ము చేయకుండా



రాజకీయాలకు అతీతంగా పనిచేస్తున్నట్లు తెలిపారు. ఏడాది తిరిగే లోపు ఆదిలాబాద్‌లో ఎయిర్‌పోర్టు నిర్మాణ పనులు ప్రారంభం అవుతాయని అన్నారు. ఆదిలాబాద్‌లో ఇక నుంచి ఎర్రబస్సులు కాదు ఎయిర్ బస్సును తీసుకొస్తా అని మాటిచ్చారు. రాష్ట్ర అభివృద్ధికి తెలంగాణ రైజింగ్–2047 డాక్యుమెంటరీ రూపొందించినట్లు చెప్పారు. పెట్టుబడులు సాధించే లక్ష్యంతో ఈనెల 8న, 9న గ్లోబల్ సమ్మిట్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. త్వరలో మళ్లీ వస్తా ఒక రోజంగా ఉండి సమీక్షలు చేసి సమస్యలు తెలుసుకొని అక్కడే పరిష్కరించి పోతా అని హామీ ఇచ్చారు. ఆదిలాబాద్ అభివృద్ధిని నాదే హామీ అని ప్రకటించారు. గత ప్రభుత్వం ప్రజా ధనాన్ని లూటీ చేసింది. కాళేశ్వరం పేరుతో కడితే అది కూలేశ్వరం అయింది. అది వాళ్ల ఇంట్లో మాత్రం కాసులు కురిపించింది. కేవలం కమీషన్ల కోసమే ప్రాజెక్టు నిర్మించి వేల కోట్లు దోచుకున్నారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆరోపించారు. ఏ ఉద్దేశంతో సోనియా గాంధీ తెలంగాణ ఇచ్చారో అందుకు భిన్నంగా రాష్ట్రంలో పదేళ్ల పాలన సాగిందని మండిపడ్డారు. సోనియా గాంధీ కలలుగన్న తెలంగాణను త్వరలోనే తీర్చి దిద్దుతామని అన్నారు.

# 87 లోన్ యాప్స్‌పై నిషేధం




న్యూ ఢిల్లీ, డిసెంబర్ 04 (తీన్మార్ న్యూస్): కేంద్ర ప్రభుత్వం మరో సంచలన నిర్ణయం తీసుకుంది. దేశవ్యాప్తంగా 87 అనధికారిక లోన్ యాప్స్‌పై నిషేధం విధించింది. ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ యాక్ట్–2000 లోని సెక్షన్ 69%ూ% కింద ప్రజలకు అందుబాటులో ఉన్న సమాచారాన్ని తనిఖీ చేసి, దర్యాప్తు చేసి బ్లాక్ చేసే అధికారం కేంద్ర ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖకు ఉందని స్పష్టం చేశారు. అక్రమ లోన్ యాప్స నిషేధం గురించి కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ సహాయ మంత్రి హర్ష్ మల్హోత్రా లోక్‌సభలో ఓ ప్రశ్నకు సమాధానమిస్తూ ఈ విషయాన్ని వెల్లడించారు.

కాగా, కంపెనీల చట్టం–2013 ప్రకారం లోన్ యాప్స్‌తో ఆన్‌లైన్ రుణ కార్యకలాపాల్లో పాల్గొన్న కంపెనీలపై విచారణ, ఖాతా పుస్తకాల తనిఖీ, దర్యాప్తు కోసం నియంత్రణ చర్యలు ఎప్పటికప్పుడు తీసుకుంటామని లోక్‌సభలో వివరించారు. ఏదైనా కంపెనీ నిబంధనలు ఉల్లంఘించినట్లు తేలితే కఠిన చర్యలు తీసుకుంటామని కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ సహాయ మంత్రి హర్ష్ మల్హోత్రా తెలిపారు.

# ఏసీబీకి చిక్కిన ల్యాండ్ రికార్డ్స్ ఏడీ

రంగారెడ్డి, డిసెంబర్ 04 (తీన్మార్ న్యూస్): రంగారెడ్డి జిల్లా ల్యాండ్ రికార్డు ఏడీ శ్రీనివాస్ అరెస్ట్ అయ్యారు. ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో గురువారం ఆయన్ను ఏసీబీ అధికారులు అదుపులోకి తీసుకున్నారు. జిల్లా వ్యాప్తంగా ఏడీ శ్రీనివాస్ ఇళ్లు, బంధువుల ఇళ్లలో తనిఖీలు చేస్తున్నారు. మొత్తం ఆరు ప్రాంతాల్లో విస్తృతంగా సోదాలు జరుపుతున్నారు. ఏడీ శ్రీనివాస్‌కు రాయదుర్గం మైహోం భుజాలో ఫ్లాట్, కర్ణాటకలో 11 ఎకరాల వ్యవసాయ భూమి, ఏపీలోని అనంతపురంలో మరో 11 ఎకరాల వ్యవసాయ భూమి, మహబూబ్‌నగర్‌లో నాలుగు ఎకరాలు, నారాయణపేటలో మూడు ఎకరాలు ఉన్నట్లు గుర్తించారు. అంతేకాదు ఇంట్లో రూ.5 లక్షల నగదు, 1.6 కిలోల బంగారం, 770 గ్రాముల వెండి, రెండు విలువైన కార్లు, పలు పత్రాలను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. తనిఖీలకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# హిల్ టాప్ జీవోతో 5 లక్షల కోట్ల భూ దందా

మొదటి పేజీ తరువాయి

దిగిన విషయం తెలిసిందే. ఇందులో భాగంగా జీడిమెట్ల పారిశ్రామిక ప్రాంతంలో భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పర్యటించారు. ఈ క్రమంలో కుత్బుల్లాపూర్‌లోని షాపూర్లో హమాలీలతో మాట్లాడి కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిన హిల్టప్ జీవో వల్ల కలిగే నష్టాలను వివరించారు.

అలాగే ప్రధాని మోడీ కార్మికులకు రోజుకు రూ.174 రూపాయల మినిమం వేజెస్ సరిపోతాయని చెప్తున్నాడని వారికి గుర్తు చేయగా అంత తక్కువ వేతనంతో కుటుంబాన్ని ఎలా పోషించాలో వారికే తెలియాలి అంటూ తమ బాధను కేటీఆర్‌కు కార్మికుడు వివరించాడు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి కేటీఆర్ తో పాటు ఎమ్మెల్యేలు మాధవరం కృష్ణారావు, వివేకానంద గౌడ్, పల్లా రాజేశ్వర్ రెడ్డి, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, ఇతర స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# చలాన్లపై డిస్కౌంట్ ఉందా..?

మొదటి పేజీ తరువాయి

మొత్తం ఫేక్ అని హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసులు స్పష్టం చేశారు. పెండింగ్ చలాన్లు క్లియర్ చేసేందుకు ఇది మంచి అవకాశం అనుకుంటున్న వాహనదారులు అసత్య సమాచారానికి గురికావద్దని విజ్ఞప్తి చేశారు. ఇటీవలి రోజుల్లో ఇంటర్నెట్‌లో డిసెంబర్ 13న చలాన్లపై పూర్తి రాయితీలు ఇస్తున్నారంటూ వేగంగా ప్రచారం నడుస్తోంది. ఈ నేపథ్యంలో పోలీసులు తమ అధికారిక ట్విట్టర్ ద్వారా స్పష్టతనిచ్చారు. ఆ తేదీన ఎలాంటి లోక్ అదాలత్ నిర్వహించడంలేదని, చలాన్లపై రాయితీలకు సంబంధించిన ఎలాంటి అధికారిక నోటిఫికేషన్ ఇప్పటివరకు జారీ కాలేదని తెలిపారు. ప్రజలు ఇలాంటి తప్పుడు పోస్టులను నమ్మకుండా, మరెవరికి పంపకుండా జాగ్రత్తపడాలని సూచించారు. ఇక తరచూ చలాన్లపై డిస్కౌంట్లు ప్రకటించడం సరికాదని, అలాంటి రాయితీలు వాహనదారుల్లో భయం తగ్గించి నిబంధనల ఉల్లంఘనలు పెరిగే అవకాశముందని హైకోర్టు ఇప్పటికే వ్యాఖ్యానించిన విషయం తెలిసిందే. ప్రస్తుతం ట్రాఫిక్ చలాన్లపై ఎలాంటి రాయితీ లేదు. పెండింగ్ చలాన్ల గురించి నమ్మకమైన, అధికారిక సమాచారం కోసం మాత్రమే పోలీసుల వెబ్‌సైట్‌లు, యాప్‌లను వినియోగించాలని అధికారులు సూచిస్తున్నారు.

# ఏపీపీ పరీక్ష వాయిదాకు హైకోర్టు నిరాకరణ



హైదరాబాద్, డిసెంబర్ 04 (తీన్మార్ న్యూస్): రాష్ట్రంలో డిసెంబర్ 14న జరగనున్న అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ రాత పరీక్షను వాయిదా వేయాలని కోరుతూ దాఖలైన పిటిషన్‌ను తెలంగాణ హైకోర్టు తోసిపుచ్చింది. దీంతో ఈ నెల 14న నిర్ణీత సమయానికి పరీక్ష జరుగుతుందనే విషయం స్పష్టమైంది. అయితే, అదే రోజున రాష్ట్ర వ్యాప్తంగా సర్పంచ్ ఎన్నికలు జరుగుతుండటంతో అభ్యర్థులకు ఇబ్బందులు తలెత్తుతాయని, అందుకే పరీక్షను వాయిదా వేయాలని కోరుతూ కొందరు అభ్యర్థులు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ క్రమంలోనే వారి పిటిషన్‌పై విచారణ చేపట్టిన ధర్మాసనం వారి అభ్యర్థనను తోసిపుచ్చింది. పరీక్షపై స్టే ఇవ్వడానికి నిరాకరించిన న్యాయస్థానం, పిటిషనర్ల సమస్యను మాత్రం పరిశీలించాలని తెలంగాణ రాష్ట్ర పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డుకు ఆదేశించింది. అదేవిధంగా పిటిషనర్లు తమ అభ్యంతరాలతో కూడిన వినతిపత్రాన్ని నేరుగా రిక్రూట్‌మెంట్ బోర్డుకు సమర్పించాలని పేర్కొంది. ఆ విజ్ఞప్తిని బోర్డు తప్పనిసరిగా పరిగణనలోకి తీసుకోవాలి అని హైకోర్టు ధర్మాసనం స్పష్టం చేసింది.

# ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రిగా రోశయ్య సేవలు చిరస్మరణీయం

**జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్**



ములుగు జిల్లా, డిసెంబర్ 04 (తీన్మార్ న్యూస్): ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల గవర్నర్ గా పనిచేసిన కొణిజేటి రోశయ్య అందించిన సేవలు చిరస్మరణీయమని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు. గురువారం కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన కొణిజేటి రోశయ్య వర్ధంతి కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్, అదనపు కలెక్టర్లు సి హెచ్ మహేందర్ జి, సంపత్ రావు, ఇతర అధికారులతో కలిసి హాజరై రోశయ్య చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఆర్థిక మంత్రిగా ఎన్నో సార్లు బడ్జెట్ ప్రవేశపెట్టారని, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా పని చేసి రాష్ట్రాన్ని వినూత్న సంస్కరణలతో అభివృద్ధి చేశారని తెలిపారు. అనంతరం తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల గవర్నర్ గా పని చేసి విశిష్ట సేవలు అందించారని తెలిపారు. రాజకీయాలలో స్వచ్ఛమైన వ్యక్తిగా గుర్తింపు పొందారని, రోశయ్య వర్ధంతి వేడుకలను అధికారికంగా నిర్వహించడం సంతోషంగా ఉందని తెలిపారు. మహనీయుల ఆశయాలను సాధించేందుకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యత నిర్వర్తించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏఓ రాజ్ కుమార్, పర్యవేక్షకులు మహేష్ బాబు, మంజుల, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ర్యాండమైజేషన్ కార్యక్రమం



జయశంకర్ భూపాలపల్లి జిల్లా, డిసెంబర్ 04 (తీన్మార్ న్యూస్): మొదటి విడత గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణలో భాగంగా పోలింగ్ సిబ్బందికి రెండో విడత ర్యాండమైజేషన్ కార్యక్రమాన్ని సాధారణ ఎన్నికల పరిశీలకులు ఫణీంద్ర రెడ్డి, జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ శర్మ బుధవారం ఐడిఓసి కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సాధారణ పరిశీలకులు మాట్లాడుతూ ఎన్నికల సంఘం మార్గదర్శకాలను అనుసరిస్తూ టి పోల్ పోర్టల్ ద్వారా మొదటి విడత ఎన్నికల విధులు నిర్వహించే పిఓ, ఓపిఓలకు రెండో విడత ర్యాండమైజేషన్ పూర్తి చేసినట్లు తెలిపారు. భూపాలపల్లి డివిజన్ పరిధిలోని గణపురం, రేగొండ, కొత్తపల్లి గోరి, మొగుళ్లపల్లి మండలాలలోని 82 గ్రామ పంచాయతీలు, 712 వార్డులకు పోలింగ్ విధులు నిర్వర్తించే ప్రిసైడింగ్ అధికారులు, ఓపిఓలకు ర్యాండమైజేషన్ ప్రక్రియ నిర్వహించినట్లు ఆయన స్పష్టం చేశారు. ఎన్నికల సంగం నియమావళిని పరిగణనలోకి తీసుకొని పారదర్శకంగా ర్యాండమైజేషన్ చేపట్టామని పరిశీలకులు వివరించారు. పిఓలు 855 మంది, ఓపిఓలు 1084 మంది కలిపి మొత్తం 1939 మంది సిబ్బందిని రాండమైజేషన్ ద్వారా పోలింగ్ విధులు కేటాయించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, డీపీఓ శ్రీలత పాల్గొన్నారు.

# మెటర్నల్ డెత్‌పై రివ్యూ సమావేశం

**డాక్టర్ బి రవి రాథోడ్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి**



మహబూబాబాద్ జిల్లా, డిసెంబర్ 04 (తీన్మార్ న్యూస్): గురువారం జిల్లా కలెక్టరేట్ లోని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో జరిగిన మెటర్నల్ డెత్ రివ్యూ సమావేశంలో జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ బి. రవి రాథోడ్ వైద్యాధికారులు, సూపర్వైజర్ స్టాఫ్ మరియు ఆశా కార్యకర్తలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్యాధికారి యుపిఎస్సి తొర్రూరు, కురివి, ఇనుగుర్తి, తొర్రూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్య సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. గర్భిణీ స్త్రీల ఆరోగ్య సంరక్షణలో ప్రతి దశలోనూ అత్యంత జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ప్రతి గర్భిణీ స్త్రీ తప్పనిసరిగా నాలుగు ఆంటీనేటల్ చెకప్‌లు చేయించుకోవాలని అన్నారు. హై బీపీ, అనీమియా, అధికరక్తస్రావం వంటి ప్రమాద సూచనలు కనిపించిన వెంటనే సమీప ప్రభుత్వ ఆసుపత్రిని సంప్రదించాలని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో గర్భిణీ స్త్రీలు రవాణా కోసం 108 అంబులెన్స్ సేవలను వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. ఎక్కడైనా మెటర్నల్ డెత్ సంభవించిన వెంటనే సంబంధిత సమాచారం %వీణ=% కమిటీకి తప్పనిసరిగా అందించాలని ఆదేశించారు. హై రిస్క్ గర్భిణీలను ముందుగానే గుర్తించి, ప్రమాద పరిస్థితులు తలెత్తకుండా నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. జిల్లాలో మరిన్ని మెటర్నల్ డెత్ ఘటనలు జరగకుండా అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిజిహెచ్ గైనకాలజిస్ట్ డాక్టర్ శ్రీవిద్య,ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ సారంగం, డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ సుధీర్ రెడ్డి, డాక్టర్స్ ప్రత్యూష, మౌనిక, సురేష్, సద్విజ, కె.వి రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ సౌకర్యం

## జిల్లా కలెక్టర్

## ఎన్నికల కమీషనర్ నిర్వహించిన వీసీలో పాల్గొన్న జిల్లా కలెక్టర్



జయశంకర్ భూపాలపల్లి జిల్లా, డిసెంబర్ 04 (తీన్మార్ న్యూస్): పంచాయతీ ఎన్నికలలో ఓటు హక్కు వినియోగించుకునేందుకు పోస్టల్ బ్యాలెట్ కు దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్క ఎన్నికల సిబ్బందికి తప్పనిసరిగా పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ సౌకర్యం కల్పించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు. పంచాయతీ ఎన్నికలపై రాష్ట్ర ఎన్నికల కమీషనర్ ఐ. రాణి కుముదిని నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ సంపత్ రావు తో కలిసి పాల్గొన్నారు.

పంచాయతీ ఎన్నికల ఫలితాల ప్రకటన నియమాలు, ఏకగ్రీవ స్థానాలలో ఉప సర్పంచ్ ఎన్నిక, పోస్టల్ బ్యాలెట్ ఏర్పాటు, నామినేషన్ల పై వచ్చే ఫిర్యాదులు, తదితర అంశాల పట్ల ఎన్నికల కమిషనర్ రివ్యూ నిర్వహించి వార్డు సభ్యులంతా ఏకగ్రీవంగా ఎన్నికైన చోట ఉప సర్పంచ్ ఎన్నికలకు చర్యలు తీసుకోవాలని, ఏకగ్రీవంగా ఎన్నికైన గ్రామ సర్పంచ్ పోస్టులకు సంబంధించి ఫలితాలు నిబంధనల ప్రకారం ప్రకటించాలని అన్నారు. అనంతరం అధికారులతో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, పంచాయతీ ఎన్నికల పోస్టల్ బ్యాలెట్ వచ్చిన ప్రతి దరఖాస్తు పరిశీలించి తప్పని సరిగా అర్హులకు పోస్టల్ బ్యాలెట్ అందించాలని, ప్రతి గ్రామం, మండలాల వారీగా వివరాలు సేకరించి సంబంధిత రిటర్నింగ్ అధికారులు పోస్టల్ బ్యాలెట్ జారీ చేసేలా చూడాలని అన్నారు. మొదటి విడత పోలింగ్ జరిగే గ్రామాల్లో ఓటు హక్కు ఉండి ఎన్నికలు విధులు నిర్వహించే సిబ్బంది డిసెంబర్ 8 నాడు, రెండవ విడత వారికి 12 నాడు, మూడవ విడత వారికి 15 నాడు ఫెసిలిటేషన్ కేంద్రాలలో పోస్టల్ బ్యాలెట్ ఓటు వేసేలా ఆదేశాలు జారీ చేయాలని కలెక్టర్ సూచించారు. క్రిటికల్ పోలింగ్ కేంద్రాల వద్ద వెబ్ కాస్టింగ్ , సెన్సిటివ్ పోలింగ్ కేంద్రాల వద్ద మైక్రో అబ్జర్వర్ నియామకం చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలోడీపీ ఓ శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

# నాలుగో బెటాలియన్లో కొనిజేటి రోశయ్య వర్ధంతి



మామునూరు, డిసెంబర్ 04 (తీన్మార్ న్యూస్): మామునూరు నాలుగో బెటాలియన్ ఆవరణలో కొనిజేటి రోశయ్య వర్ధంతిని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కమాండెంట్ శ్రీ డి. శివప్రసాద్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని కొనిజేటి రోశయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కమాండెంట్ డి.శివప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ రోశయ్య ఒక గొప్ప రాజకీయ నాయకుడు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఆర్థిక మంత్రిగా 7సార్లు వరుసగా బడ్జెట్ ప్రవేశపెట్టి రికార్డ్ సృష్టించారు. మొత్తం మీద 15 సార్లు ఆర్థిక మంత్రిగా బడ్జెట్ ప్రవేశపెట్టారు. బడ్జెట్ కూర్పులో రోశయ్య ఘనపాటిగా పేరుపొందారు. రోశయ్య 2009లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఒక ఏడాది పాటు ముఖ్యమంత్రిగా పని చేశారు. 2011లో తమిళనాడు రాష్ట్ర గవర్నర్ గా నియమాతులు అయి 5 సంవత్సరాలు చేశారు. 2014లో తమిళనాడు మరియు కర్ణాటక రాష్ట్రాలకు ఒకేసారి రెండు రాష్ట్రాలకు గవర్నర్ గా వ్యవహరించారు. రోశయ్య ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ఉన్నపుడు ముఖ్యమంత్రి సెక్యూరిటీ ఆఫీసర్ గా విధులు నిర్వర్తించానని తెలిపారు. వ్యక్తిగా ఆయన ఎంతో శాంతి స్వభావి. రోశయ్య పాటించిన మంచితనం, సహాయం చేసే మనసు ఇవన్నీ మనం అనుసరించాలి. రోశయ్య అనారోగ్యంతో 2021 డిసెంబర్ 4న మరణించారు. రోశయ్య గారు దీర్ఘ జీవితంలో మనకు అందించిన ప్రేమ, మార్గ నిర్దేశనం ఎప్పటికీ మరువలేనిది. రోశయ్య నిజాయితీ, కష్టపడి పనిచేయడం, మనుషుల పట్ల ప్రేమ ఈ మూడు లక్షణాల సమ్మిళితంగా జీవించారు. మనమందరం కలిసి ఆయన ఆశయాలను నెరవేర్చేలా మంచి పనులు చేస్తూ, కుటుంబాన్ని సజ్జనంగా నడిపిస్తూ, సమాజానికి ఉపయోగపడేలా పనిచేయాలి. ఇదే ఆయనకు మనం అందించగలిగే ఉత్తమ గౌరవం. ఆయన గుణాలు, ఆయన విలువలు, ఆయన నేర్పిన పాఠాలను మన జీవితాల్లో కొనసాగించడం నిజమైన నివాళి. ఈరోజు రోశయ్య 4వ వర్ధంతి సందర్భంగా ఆయనను గుర్తుచేసుకుంటూ, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాం అని తెలియజేశారు. కార్యక్రమంలో అసిస్టెంట్ కమాండెంట్ పి.శ్రీనివాసరావు, వీరన్న, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు విజయ్, కార్తీక్, రవి, సర్వర్, వెంకటేశ్వర్లు, రాజ్ కుమార్, కృష్ణ మరియు రిజర్వ్ సబ్ ఇన్స్పెక్టర్స్, బెటాలియన్ సిబ్బంది, మినిస్టీరియల్ స్టాఫ్ పాల్గొన్నారు.

# టిఆర్పి సర్పంచ్ అభ్యర్థిగా వంశీ పేరు అధికారిక ప్రకటన



మల్హర్‌రావు, డిసెంబర్ 04 (తీన్మార్ న్యూస్): రుద్రారం గ్రామం నుండి తెలంగాణ రాజ్యాధికార పార్టీ (టిఆర్పి) సర్పంచ్ అభ్యర్థిగా రోడ్డ వంశీను అధికారికంగా ప్రకటిస్తూ, నామినేషన్ పత్రాలు టిఆర్పి జిల్లా అధ్యక్షుడు రవి పటేల్, నాయకులు %విశాఖ% సాగర్ సమక్షంలో అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా రవి పటేల్ మాట్లాడుతూ బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీల అభివృద్ధి లక్ష్యంగా ఏర్పాటు చేసిన టిఆర్పి పార్టీ యువతకు పెద్ద ఎత్తున ప్రాధాన్యం ఇస్తుందని అన్నారు. ఇతర బిఆర్ఎస్, కాంగ్రెస్, బిజెపి పార్టీల్లో ధన బలం, అక్రమ ప్రయోజనాలు ఉన్నవారికి టికెట్లు ఇస్తున్నారని విమర్శించారు. అయితే టిఆర్పి పార్టీ నుండి సర్పంచ్ అభ్యర్థిగా నిలుస్తున్న రోడ్డ వంశీ నిజాయితీగల యువ నాయకుడు, గ్రామ అభివృద్ధి పట్ల కట్టుబాటు కలిగిన వ్యక్తి, ప్రజల సమస్యలను అర్థం చేసుకున్న చదువుకున్న యువకుడు కావడంతో ప్రజలు ఆయనను గెలిపించాలని కోరారు. గ్రామంలో ఉన్న సమస్యలపై పూర్తి అవగాహనతో, నిస్వార్థ సేవ చేయడానికి సిద్ధంగా ఉన్న టిఆర్పి అభ్యర్థులను ప్రజలు ఆశీర్వదించాలని రవి పటేల్ విజ్ఞప్తి చేశారు. అదే విధంగా టిఆర్పి పార్టీ ప్రధాన ఎజెండా పేద, బడుగు, బలహీన వర్గాల కోసం విద్య, వైద్యం, సత్ఫలితాల పాలన, అలాగే భూమిలేని నిరుపేదలకు ఎకరా ఎకరాల భూములు అందించడం అని పేర్కొన్నారు. ఈ సంకల్పం నెరవేర్చడానికి ప్రజలు పెద్ద ఎత్తున టిఆర్పి అభ్యర్థులను గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు సోమల చంద్రశేఖర్, గట్టు శ్రీకాంత్, ఓ. కోపేల శ్రీధర్, పసుల సాయి తదితరులు పాల్గొన్నారు.

# బాల స్వస్థ కార్యక్రమం డిస్టిక్ ఎర్లీ ఇంటర్వెన్షన్ సెంటర్ పై డీఎం అండ్ హెచ్ఓ సమీక్ష



మహబూబాబాద్ జిల్లా, డిసెంబర్ 04 (తీన్మార్ న్యూస్): గురువారం జిల్లా కలెక్టరేట్ లోని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి రవి రాథోడ్, రాష్ట్రీయ బాల స్వస్థ కార్యక్రమం మరియు డిస్టిక్ ఎర్లీ ఇంటర్వెన్షన్ సెంటర్ పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్యాధికారి మాట్లాడుతూ జిల్లాలో ఉన్న స్కూల్స్ ఉన్నవిద్యార్థులందరినీ పరీక్షించి, ఏమైనా రుగ్మతలు ఉంటే, జిల్లాలోని డిస్ట్రిక్ట్ ఎర్లీ ఇంటర్వెన్షన్ సెంటర్ కు పంపించాలని, రిఫరల్ కేసులను గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ లో గాని, ఎంజీఎం హాస్పిటల్ గాని పంపించే విధంగా కృషి చేయాలని అన్నారు. అదేవిధంగా మానసిక రుగ్మతలు ఉంటే, కౌన్సిలింగ్ సైకాలజిస్ట్ వద్ద కౌన్సెలింగ్ తీసుకోవాలని, అదేవిధంగా పిల్లలకు దంతాల సమస్యలు ఉన్న, వినికిడి సమస్యలు ఉన్న, జిల్లాలోని ఎర్లీ ఇంటర్వెన్షన్స్ సెంటర్ కి పంపించి చికిత్సలు అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ సుమన్ కళ్యాణ్, డాక్టర్ విజయ్ కుమార్, డాక్టర్ శ్రవణ్ కుమార్,డాక్టర్ సతీష్, కె.వి.రాజు హెల్త్ ఎడ్యుకేటర్, హెచ్ఈఓ రామకృష్ణ, డి ఈ ఐ సీ సిబ్బంది, ఆర్ బి ఎస్ కే వైద్యాధికారులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# గ్రామ చరిత్రలో తొలిసారి పిన్న వయసు యువతి నామినేషన్

**పెరపల్లి 2వ వార్డులో నుంచి ఎరుకల పల్లవి**

**గ్రామ అభివృద్ధికి కొత్త ఆలోచనలు అవసరం**

**ప్రజల సమస్యలకు దగ్గరగా ఉంటాను**

**మీ ఓటు మన భవిష్యత్తును నిర్ణయిస్తుంది : పల్లవి**



ఎరుకల పల్లవి
(కాకతీయ యూనివర్సిటీలో పీజీ పూర్తి)

పెద్దపల్లి, డిసెంబర్ 04 (తీన్మార్ న్యూస్): పెరపల్లి గ్రామ పంచాయతీ ఎన్నికల్లో భాగంగా 2వ వార్డు సభ్యురాలిగా ఎరుకల పల్లవి (24) నామినేషన్ దాఖలు చేశారు. చిన్ననాటి నుండే రాజకీయాలపై ఉన్న ఆసక్తి, ప్రజాసేవ చేయాలనే తపనతో పల్లవి ఈ ఎన్నికల బరిలో నిలిచారు. కాకతీయ యూనివర్సిటీలో పీజీ పూర్తి చేసిన పల్లవి, విద్యావంతులైన యువత రాజకీయాల్లో క్రియాశీలకంగా పాల్గొనాలని బలంగా నమ్ముతారు. యువతకు స్ఫూర్తిగా నిలుస్తూ, పెరపల్లి వార్డు సమస్యల పరిష్కారం / అభివృద్ధియే దిశగా పల్లవి ఎన్నికలకు సిద్ధమయ్యారు.

**హామీలు/విజన్:**

- పారదర్శకమైన పాలన అందిస్తాను.
- వార్డులోని ప్రతి ఇంటి సమస్యను నా సమస్యగా భావించి పరిష్కరిస్తాను.
- ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా కృషి చేస్తాను.
- పరిశుభ్రమైన, ఆదర్శవంతమైన వార్డుగా తీర్చిదిద్దుతాను.
- వార్డు అభివృద్ధికి పాటుపడే నిజాయితీ గల అభ్యర్థిగా ఉంటానని ఈనెల 11న జరగబోయే ఎన్నికల్లో ఎన్నికల గుర్తు "గౌను" పై మీ అమూల్యమైన ఓటు వేసి, భారీ మెజారిటీతో గెలిపించగలరని పెరపల్లి 2వ వార్డు ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నాను.

# తెలంగాణకు రక్ష.. కేసీఆర్

**మాజీ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్**



హనుమకొండ, డిసెంబర్ 04 (తీన్మార్ న్యూస్): వేద పండితులు రాకేష్ శర్మ, ఇతర వేద పండితుల మంత్రోచ్ఛరణలతో రుద్ర మహా మృత్యుంజయ హోమాన్ని శాస్త్రోక్తతంగా నిర్వహించారు. బాలసముద్రంలోని భారత రాష్ట్ర సమితి పార్టీ హనుమకొండ జిల్లా కార్యాలయంలో దీక్షా దివస్ కార్యక్రమంలో భాగంగా ఉద్యమ నేత కేసీఆర్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో, సంతోషంగా, బీఆర్ఎస్ పార్టీ ప్రజలకు మరింత అండగా ఉండేందుకు దేవుళ్ళ ఆశీస్సులు ఉండాలని సర్వమత ప్రార్థనలు గురువారం రోజున నిర్వహించారు. ఈ సందర్భంగా దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ దీక్షా దివస్ 11 రోజుల కార్యక్రమాల్లో భాగంగా 6వ రోజున పార్టీ కార్యాలయంలో కేసీఆర్ కి ఆ భగవంతుడు మరింత శక్తినివ్వాలని, ప్రజలకు వారు మళ్లీ ముఖ్యమంత్రిగా సేవలందించాలని ప్రార్థిస్తూ పూజా కార్యక్రమాలు, హోమం నిర్వహించడం జరిగింది. అమరుల త్యాగాలు, ఉద్యమ కారుల పోరాటాన్ని నేటి విద్యార్థులకు, రానున్న తరానికి తెలిపేందుకే 11 రోజుల పాటు కేసీఆర్ దిక్షా దివస్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రేపు దీక్షా దివస్ లో భాగంగా 7వ రోజున బీఆర్ఎస్వీ ఆధ్వర్యంలో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించనున్నామని తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి, మాజీ చైర్మన్ మర్రి యాదవ రెడ్డి, కార్పొరేటర్ సంకు నర్సింగ రావు, సోదా కిరణ్, మాజీ కార్పొరేటర్లు కుసుమ లక్ష్మీ నారాయణ, ఉడతల సారంగపాణి, నాయకులు నరెడ్ల శ్రీధర్, నార్లగిరి రమేష్, పులిరజినీకాంత్, దూలంవెంకన్న, నయీమొద్దీన్, చంద్రమోహన్, సదాంత్, శ్రీధర్, చందర్, రమేష్, ఖలీల్, విక్రమ్, శ్రీధర్ రావు, దేవమ్మ, లలిత, శ్రీకాంత్ చారి, గౌస్, రంజిత్, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ సౌకర్యం

**జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్**

**పంచాయతీ ఎన్నికలపై ఎన్నికల కమీషనర్ వీసి కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్**



మహబూబాబాద్ జిల్లా, డిసెంబర్ 04 (తీన్మార్ న్యూస్): పంచాయతీ ఎన్నికలలో ఓటు హక్కు వినియోగించుకునేందుకు పోస్టల్ బ్యాలెట్ కు దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్క ఎన్నికల సిబ్బందికి తప్పనిసరిగా పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ సౌకర్యం కల్పించాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు. పంచాయతీ ఎన్నికలపై రాష్ట్ర ఎన్నికల కమీషనర్ ఐ. రాణి కుముదిని నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టొప్పో, ఎన్నికల సాధారణ పరిశీలకులు మధుకర్ బాబుతో కలిసి పాల్గొన్నారు. పంచాయతీ ఎన్నికల ఫలితాల ప్రకటన నియమాలు, ఏకగ్రీవ స్థానాలలో ఉప సర్పంచ్ ఎన్నిక, పోస్టల్ బ్యాలెట్ ఏర్పాటు, నామినేషన్ల పై వచ్చే ఫిర్యాదులు, తదితర అంశాల పట్ల ఎన్నికల కమిషనర్ రివ్యూ నిర్వహించి వార్డు సభ్యులంతా ఏకగ్రీవంగా ఎన్నికైన చోట ఉప సర్పంచ్ ఎన్నికలకు చర్యలు తీసుకోవాలని, ఏకగ్రీవంగా ఎన్నికైన గ్రామ సర్పంచ్ పోస్టులకు సంబంధించి ఫలితాలు నిబంధనల ప్రకారం ప్రకటించాలని అన్నారు. అనంతరం అధికారులతో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, పంచాయతీ ఎన్నికల పోస్టల్ బ్యాలెట్ వచ్చిన ప్రతి దరఖాస్తు పరిశీలించి తప్పని సరిగా అర్హులకు పోస్టల్ బ్యాలెట్ అందించాలని, ప్రతి గ్రామం, మండలాల వారీగా వివరాలు సేకరించి సంబంధిత రిటర్నింగ్ అధికారులు పోస్టల్ బ్యాలెట్ జారీ చేసేలా చూడాలని అన్నారు. మొదటి విడత పోలింగ్ జరిగే గ్రామాల్లో ఓటు హక్కు ఉండి ఎన్నికలు విధులు నిర్వహించే సిబ్బంది డిసెంబర్ 8 నాడు, రెండవ విడత వారికి 12 నాడు, మూడవ విడత వారికి 15 నాడు ఫెసిలిటేషన్ కేంద్రాలలో పోస్టల్ బ్యాలెట్ ఓటు వేసేలా ఆదేశాలు జారీ చేయాలని కలెక్టర్ సూచించారు. క్రిటికల్ పోలింగ్ కేంద్రాల వద్ద వెబ్ కాస్టింగ్ , సెన్సిటివ్ పోలింగ్ కేంద్రాల వద్ద మైక్రో అబ్జర్వర్ నియామకం చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో జెడ్పీ సీఈఓ పురుషోత్తం, రెవెన్యూ డివిజన్ అధికారి కృష్ణవేణి, డిపిఓ హరిప్రసాద్, సిపిఓ శ్రీనివాస్, కలెక్టరేట్ పరిపాలన అధికారి పవన్ కుమార్, పాల్గొన్నారు.

# మహా మృత్యుంజయ హోమంలో పాల్గొన్న చల్లా ధర్మారెడ్డి



హనుమకొండ, డిసెంబర్ 04 (తీన్మార్ న్యూస్): హనుమకొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన శ్రీ మహా మృత్యుంజయ హోమంలో పాల్గొన్న పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి. తెలంగాణ సాధకుడు, రాష్ట్ర తొలి మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఆయురాగ్యాలతో ఉండాలని కోరుకున్నట్లు మాజీ ఎమ్మెల్యే తెలిపారు.

# స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు



పినపాక, డిసెంబర్ 04 (తీన్మార్ న్యూస్): భూపాలపట్నం - తోగ్గుడెం పంచాయతీతో పాటు పినపాక పంచాయతీ సర్పంచ్ అభ్యర్థుల ప్రచార కార్యక్రమాలు పినపాక మండలంలో ఉత్సాహపూర్వకంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు పాల్గొని అభ్యర్థులను సమర్థించారు. ఎమ్మెల్యే ప్రజలనుద్దేశించి మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి, పారదర్శక పరిపాలన, పేదల సంక్షేమం పట్ల కాంగ్రెస్ పార్టీ పొందుపరచుకున్న లక్ష్యాలను వివరించారు. గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధి పథకాలు సజావుగా అమలవ్వాలంటే స్థానిక సంస్థలు బలపడటం అత్యంత అవసరమని చెప్పారు. అలాగే ఈ ఎన్నికల్లో సర్పంచ్ అభ్యర్థులతో పాటు వార్డు మెంబర్ అభ్యర్థుల విజయం కూడా చాలా కీలకమని, ప్రతి వార్డు అభివృద్ధి దిశగా ముందుకు సాగాలంటే ప్రజలు సమర్థులైన వార్డు మెంబర్లను గెలిపించాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. గ్రామ స్థాయి సమస్యల పరిష్కారంలో వార్డు మెంబర్ల పాత్ర నిర్ణాయకమని, వారు బలపడితేనే పంచాయతీలు సమర్థవంతంగా పనిచేస్తాయని పేర్కొన్నారు. కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించి అభివృద్ధిక్షిరా బాటలు వేసే అవకాశం ఇవ్వాలని ప్రజలను కోరిన పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు గొడిశాల రామనాథం, G స్వసత రెడ్డి, కోడి రెక్కల సాయికుమార్, ఎండి యాకూబ్ పాషా, ఎస్ కే యాకుబ్ పాషా, బి తిరుపతయ్య, రాఘవులు, మండల ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అసమర్ధ కాంగ్రెస్‌కు బుద్ధిచెప్పడం ఖాయం

**చల్లా ధర్మారెడ్డి... బీఆర్ఎస్‌లోకి చేరికల జోరు**



ఆత్మకూరు, డిసెంబర్ 04 (తీన్మార్ న్యూస్): పంచాయితీ ఎన్నికల్లో అసమర్థ కాంగ్రెస్ కు ప్రజలు బుద్ధి చెప్పడం ఖాయమని, బిఆర్ఎస్ తోనే తెలంగాణ అభివృద్ధి సాధ్యమని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. గురువారం హనుమకొండ జిల్లా ఆత్మకూరు మండలం గూడెప్పాడ్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు బోటికే విష్ణు (సందీప్), కల్పన, జన్ను శ్రీకాంత్, బోటికే సారయ్య, బొందయ్య, సామ్యూల్, ప్రేమరాజ్, పరికీ రామకృష్ణ, కొత్తూరు రజుబిన్ లతో పాటు తదితరులు పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ లో చేరారు.

# దత్తాత్రేయ స్వామి సన్నిధిలో ఎమ్మెల్యే



మహబూబ్‌నగర్, డిసెంబర్ 04 (తీన్మార్ న్యూస్): శ్రీ దత్తాత్రేయ జయంతి పురస్కరించుకుని మహబూబ్‌నగర్ నగర తూర్పు కమాన్ సమీపంలో కొలువై ఉన్న శ్రీ శ్రీ శ్రీ దత్తాత్రేయ స్వామి వారిని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంతకుముందు ఆలయ అర్చకులు ఎమ్మెల్యేని పూర్ణకుంభంతో ఘనంగా స్వాగతించి వేద మంత్రోచ్చరణల మధ్య యథావిధిగా పూజలు నిర్వహించారు. తరువాత ఎమ్మెల్యే మాట్లాడుతూ "శ్రీ దత్తాత్రేయ స్వామి వారి కటాక్షం మహబూబ్‌నగర్ నగర ప్రజలందరిపై ఎల్లప్పుడూ ఉండాలని, శాంతి, ఐశ్వర్యం, ఆరోగ్యం ప్రతి ఇంటినీ నింపాలి" అని ఆయన ఆకాంక్షించారు. అనంతరం ఎమ్మెల్యేకి ఆలయ అర్చకులు వేదాశీర్వాదాలు అందించి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఎమ్మెల్యేతో పాటు ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం పర్సన్ ఇంచార్జీ గోనెల శ్రీనివాసులు, నాయకులు మున్నూరు రవి ఆలయ కమిటీ సభ్యులు ఉన్నారు.

# కలెక్టరేట్‌లో మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య వర్ధంతి

**రోశయ్య చిత్రపటానికి నివాళులు అర్పించిన జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్**



హనుమకొండ జిల్లా , డిసెంబర్ 04 (తీన్మార్ న్యూస్): హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య వర్ధంతిని నిర్వహించారు. గురువారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలు లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్, అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, తదితరులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి వై.వి. గణేష్, సహకార అధికారి సంజీవరెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ అప్పయ్య, పర్యాటక శాఖ అధికారి శివాజీ, ఎస్సి కార్పొరేషన్ ఈడీ బాలరాజు, బీసీ వెల్ఫేర్ అధికారి నరసింహ స్వామి, మెప్మా పీడీ జోనా, ఇతర అధికారులతో పాటు కలెక్టరేట్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ర్యాండమైజేషన్ సిబ్బంది కేటాయింపు ప్రక్రియ ద్వారా పూర్తి




జనగాం, డిసెంబర్ 04 (తీన్మార్ న్యూస్): గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణలో భాగంగా తొలి విడత పోలింగ్ కోసం సిబ్బందిని గురువారం ర్యాండమైజేషన్ కేటాయింపు ప్రక్రియ ద్వారా పూర్తి చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్‌లి తెలిపారు. గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లలో భాగంగా మొదటి దశ పోలింగ్ కై ర్యాండమైజేషన్ ప్రక్రియ సాధారణ ఎన్నికల అబ్సర్వర్ రవి కిరణ్, జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఆధ్వర్యంలో జరిగింది. ఎన్నికల సంఘం నిబంధనలను అనుసరిస్తూ పూర్తి పారదర్శకంగా జరిగిన ఈ ర్యాండమైజేషన్ ప్రక్రియ ద్వారా మొదటి దశ లో 3042 పి ఓ, ఓ. పి. ఓ 3899, రెండవ దశ జరిగిన ర్యాండమైజేషన్ ద్వారా పి ఓ. 1138, 1552 ఓ పి ఓ లను ఎంపిక చేసారు.

# నిబంధనల ప్రకారం పంచాయతీ ఎన్నికల నిర్వహణ

## రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ ఐ.రాణి కుముదిని



జనగాం, డిసెంబర్ 04 (తీన్మార్ న్యూస్): జిల్లాలలో పంచాయతీ ఎన్నికలను నిబంధన ప్రకారం నిర్వహించాలని రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ ఐ. రాణి కుముదిని అన్నారు. పంచాయతీ ఎన్నికల నిర్వహణపై రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ ఐ. రాణి కుముదిని జిల్లా కలెక్టర్లతో గురువారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. పంచాయతీ ఎన్నికల ఫలితాల ప్రకటన నియమాలు, ఏకగ్రీవ స్థానాలలో ఉపసర్పంచ్ ఎన్నిక, పోస్టల్ బ్యాలెట్ ఏర్పాటు, నామినేషన్ల పై వచ్చే ఫిర్యాదులు, తదితర అంశాల పట్ల ఎన్నికల కమిషనర్ రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణి కుముదిని మాట్లాడుతూ వార్డు సభ్యులంతా ఏకగ్రీవంగా ఎన్నికైన గ్రామాలలో ఉప సర్పంచ్ నియామకం నిబంధనల ప్రకారం జరిగేలా చూడాలని అన్నారు. ఏకగ్రీవంగా ఎంపికైన గ్రామ సర్పంచ్ పోస్టులకు ఫారం 10 ప్రకారం ఫలితాల ప్రకటన చేపట్టాలని అన్నారు. నామినేషన్ల ప్రక్రియ ముగిసిన తర్వాత సంబంధిత గ్రామాలలో స్టేజ్ 2 రిటర్నింగ్ అధికారుల నియామకం పూర్తి చేయాలని అన్నారు. నామినేషన్ల ప్రక్రియ చివరి దశకు చేరుకున్నందున సంబంధిత రిపోర్టులు టి- పోల్ నందు పెండింగ్ లేకుండా నమోదు చేయాలని అన్నారు. ప్రతి గ్రామ పంచాయతీకి సంబంధించి వచ్చిన నామినేషన్ లలో వాలిడ్ నామినేషన్ వివరాలు అప్ డేట్ చేయాలని అన్నారు. పోస్టల్ బ్యాలెట్ కోసం వచ్చిన ప్రతి దరఖాస్తు పరిశీలించి తప్పనిసరిగా పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పించాలని, ప్రతి మండలంలో పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ సెంటర్ ఏర్పాటు చేయాలని అన్నారు. బ్యాలెట్ పేపర్ నిబంధనల ప్రకారం ముద్రించాలని అన్నారు. ఎన్నికల ప్రచార సమయంలో ఎటువంటి ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘనలు జరుగకుండా పక్కా నిఘా ఏర్పాటు చేయాలని అన్నారు. ఈ వీసీ లో అబ్సర్వర్ రవి కిరణ్ మాట్లాడుతూ జిల్లాలో గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లు రాష్ట్ర ఎన్నికల సంఘం నియమ నిబంధన లకు తగ్గట్టుగా జరుగుతున్నాయని అన్నారు. మొదటి దశ ఎన్నికల కోసం సంబంధిత ఎంపీడీఓ లకు బ్యాలట్ పత్రాల పంపిణి, ర్యాండమైజేషన్ , తదితర ప్రక్రియలన్ని సజావుగా పూర్తి అయ్యాయన్నారు. కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ మాట్లాడుతూ%ఎ%జిల్లాలో 10 సర్పంచ్ స్థానాలు, 228 వార్డ్ స్థానాలు ఏకగ్రీవం కాగా..7 గ్రామ పంచాయతీ లలో సర్పంచ్, వార్డ్ సభ్యుల స్థానాలు మొత్తం ఏకగ్రీవం అయ్యాయని తెలిపారు. ఎన్నికల కి సంబందించిన అన్ని ఏర్పాట్లు సాఫిగా జరుగుతున్నాయని తెలిపారు. అనంతరం కలెక్టర్ సంబంధిత అధికారులతో రివ్యూ చేస్తూ మొదటి దశ పోలింగ్ జరగనున్న మండలాలకు సంబందించిన స్పెషల్ అధికారులు బ్యాలెట్ పత్రాల వెరిఫికేషన్, ఆర్. ఓ. ల కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని పర్యవేక్షణ చేయాలన్నారు. తహసీల్దార్, ఎంపీడీఓ లతో సమన్వయము చేసుకుంటూ పోలింగ్ సజావుగా సాగేలా బాధ్యత వహించాలన్నారు.

# ఎన్నికల కోడ్ పక్కాగా అమలయ్యేలా చూడాలి

## రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణీ కుముదిని



వరంగల్ జిల్లా, డిసెంబర్ 04 (తీన్మార్ న్యూస్): గ్రామ పంచాయతీ ఎన్నికల సందర్భంగా ప్రవర్తనా నియమావళి పక్కాగా అమలు జరిగేలా పర్యవేక్షణ చేయాలని, ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యే వరకు కోడ్ అమలులో ఉంటుందని రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణీ కుముదిని సూచించారు. గురువారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ జిల్లాల కలెక్టర్లు, పోలీస్ అధికారులతో ఎన్నికల నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్ల పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్నికల నిర్వహణకు సంబంధించిన స్టేజ్ 2 జోనల్ ఆఫీసర్ల శిక్షణ తరగతులు, సర్వీస్ ఓటర్లు, పోస్టల్ బ్యాలెట్ కు ఏర్పాట్లు, వెబ్ కాస్టింగ్, ఓటర్ స్లిప్పుల పంపిణీ షెడ్యూల్ తదితర అంశాలపై కమిషనర్ సమీక్షించారు. ఎన్నికలు ముగిసే వరకు అన్ని గ్రామ పంచాయతీల పరిధిలో మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ పటిష్టంగా అమలు చేయాలన్నారు. అన్ని నిబంధనలు తు.చ తప్పక పాటించాలని సూచించారు. పంచాయతీ ఎన్నికల ఫలితాల ప్రకటన నియమాలు, ఏకగ్రీవ స్థానాలలో ఉపసర్పంచ్ ఎన్నిక, పోస్టల్ బ్యాలెట్ ఏర్పాటు, నామినేషన్ల పై వచ్చే ఫిర్యాదులు, తదితర అంశాల పట్ల ఎన్నికల అధికారులు పూర్తి అవగాహన కలిగి ఉండాలని అన్నారు. వార్డు సభ్యులంతా ఏకగ్రీవంగా ఎన్నికైన గ్రామాలలో ఉప సర్పంచ్ నియామకం నిబంధనల ప్రకారం జరిగేలా చూడాలని అన్నారు. ఏకగ్రీవంగా ఎంపికైన గ్రామ సర్పంచ్ పోస్టులకు ఫారం10 ప్రకారం ఫలితాల ప్రకటన చేపట్టాలని అన్నారు. నామినేషన్ల ప్రక్రియ ముగిసిన తర్వాత సంబంధిత గ్రామాలలో స్టేజ్-2 రిటర్నింగ్ అధికారుల నియామకం పూర్తి చేయాలని సూచించారు. వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద,అదనపు కలెక్టర్ జి సంధ్యారాణి, జెడ్పి సీఈవో రామ్ రెడ్డి, డీపీఓ కల్పన రావు, నోడల్ అధికారులు పాల్గొన్నారు.

# ఎన్నికల సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ సౌకర్యం

## జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, డిసెంబర్ 04 (తీన్మార్ న్యూస్): పంచాయతీ ఎన్నికలలో ఓటు హక్కు వినియోగించుకునేందుకు పోస్టల్ బ్యాలెట్ కు దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్క ఎన్నికల సిబ్బందికి తప్పనిసరిగా పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ సౌకర్యం కల్పించాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. పంచాయతీ ఎన్నికలపై రాష్ట్ర ఎన్నికల కమీషనర్ ఐ. రాణి కుముదిని నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, ఎన్నికల సాధారణ పరిశీలకూలు సర్వేశ్వర్ రెడ్డి, వెయ పరిశీలకులు లావణ్య, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యచందన, జడ్ పి సిఈ ఓ నాగలక్ష్మి తో కలిసి పాల్గొన్నారు. పంచాయతీ ఎన్నికల ఫలితాల ప్రకటన నియమాలు, ఏకగ్రీవ స్థానాలలో ఉప సర్పంచ్ ఎన్నిక, పోస్టల్ బ్యాలెట్ ఏర్పాటు, నామినేషన్ల పై వచ్చే ఫిర్యాదులు, తదితర అంశాల పట్ల ఎన్నికల కమిషనర్ రివ్యూ నిర్వహించి వార్డు సభ్యులంతా ఏకగ్రీవంగా ఎన్నికైన చోట ఉప సర్పంచ్ ఎన్నికలకు చర్యలు తీసుకోవాలని, ఏకగ్రీవంగా ఎన్నికైన గ్రామ సర్పంచ్ పోస్టులకు సంబంధించి ఫలితాలు నిబంధనల ప్రకారం ప్రకటించాలని అన్నారు. అనంతరం అధికారులతో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, పంచాయతీ ఎన్నికల పోస్టల్ బ్యాలెట్ వచ్చిన ప్రతి దరఖాస్తు పరిశీలించి తప్పని సరిగా అర్హులకు పోస్టల్ బ్యాలెట్ అందించాలని, ప్రతి గ్రామం, మండలాల వారీగా వివరాలు సేకరించి సంబంధిత రిటర్నింగ్ అధికారులు పోస్టల్ బ్యాలెట్ జారీ చేసేలా చూడాలని అన్నారు. మొదటి విడత పోలింగ్ జరిగే గ్రామాల్లో ఓటు హక్కు ఉండి ఎన్నికలు విధులు నిర్వహించే సిబ్బంది డిసెంబర్ 8 నాడు, రెండవ విడత వారికి 12 నాడు, మూడవ విడత వారికి 15 నాడు ఫెసిలిటేషన్ కేంద్రాలలో పోస్టల్ బ్యాలెట్ ఓటు వేసేలా ఆదేశాలు జారీ చేయాలని కలెక్టర్ సూచించారు. క్రిటికల్ పోలింగ్ కేంద్రాల వద్ద వెబ్ కాస్టింగ్ , సెన్సిటివ్ పోలింగ్ కేంద్రాల వద్ద మైక్రో అబ్జర్వర్ నియామకం చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలోహిణించార్జి డి పి ఓ సుధీర్, నోడల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్ ఇక 'క్వాంటం సిటీ' దేశానికి దిక్సూచి

## దేశంలోనే తొలిసారి క్వాంటం స్ట్రాటజీతో తెలంగాణ

## క్వాంటం ఎకానమీ లీడర్‌గా ఎదుగుతుంది: డిప్యూటీ సీఎం




హైదరాబాద్, డిసెంబర్ 04 (తీన్మార్ న్యూస్): భవిష్యత్తులో క్వాంటం ఎకానమీ లీడర్‌గా హైదరాబాద్ నిలుస్తుందని ఇందుకు అవసరమైన మౌలిక సదుపాయాలు, డిజిటల్ నైపుణ్యం వంటి అన్ని వనరులు హైదరాబాద్‌లో దండిగా ఉన్నాయని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు చెప్పారు. ట్రిపుల్ ఐటీ గచ్చిబౌలిలో నీతి ఆయోగ్ రోడ్ మ్యాప్ ఫర్ క్వాంటం అండ్ తెలంగాణ క్వాంటం స్ట్రాటజీ ఆవిష్కరణ సమావేశంలో భట్టి మాట్లాడారు. నీతి ఆయోగ్ రోడ్డు మ్యాప్ తెలంగాణ రైజింగ్ 2047, 2047 నాటికి తెలంగాణను 3 ట్రిలియన్ డాలర్ ఆర్థిక వ్యవస్థగా మార్చే రాష్ట్ర దృష్టికోణానికి అనుగుణంగా రూపొందించబడిందని అభివర్ణించారు. తెలంగాణ క్వాంటం వ్యూహం ద్వారా క్వాంటం టెక్నాలజీకి ప్రత్యేక రోడ్‌మ్యాప్ కలిగిన దేశంలోని తొలి రాష్ట్రంగా తెలంగాణ నిలుస్తుందని తెలిపారు. క్వాంటం టెక్నాలజీ అన్ని రంగాల్లోనూ మార్పు తీసుకురాబోతున్నదని చెప్పారు. తెలిపారు. గొప్ప భవిష్యత్తు కోరుకునే ఏ దేశానికైనా క్వాంటం వ్యూహం అవసరమని అన్నారు. దేశాల భవిష్యత్తు, వారి జాతీయ భద్రత, వారి ఆర్థిక పరిమాణం, అభివృద్ధి, అన్నింటినీ ఇది పెద్ద స్థాయిలో ప్రభావితం చేస్తుందని తెలిపారు. స్టార్టప్‌ల లక్ష్యాలను చేరుకోవడంలో కూడా క్వాంటం ప్రముఖ పాత్ర పోషిస్తుందన్నారు. క్వాంటం కేవలం వ్యాపారం లేదా ఆర్థికాభివృద్ధికే కాదు, కంప్యూటింగ్, కమ్యూనికేషన్స్, సైబర్ సెక్యూరిటీ సామర్థ్యాల పెంపునకు కూడా కీలకమని తెలిపారు. సమావేశంలో నీతి ఆయోగ్ సీఈవో బీవీఆర్ సుబ్రహ్మణ్యం, సభ్యులు డా.వీకే సారస్వత్, దేబ్జాని ఘోష్ , స్పెషల్ సీఎస్ సంజయ్‌కుమార్, డిప్యూటీ సీఎం స్పెషల్ సెక్రెటరీ కృష్ణభాస్కర్, ఐఐఐటీ–హైదరాబాద్, ఐఐటీ–హైదరాబాద్, సీఆర్ రావు ఇన్‌స్టిట్యూట్, టాటా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫండమెంటల్ రీసెర్చ్ ప్రముఖులు పాల్గొన్నారు.

**తొలిసారి లాంగ్ టర్మ్ క్వాంటం స్ట్రాటజీ**

క్వాంటం సిటీగా హైదరాబాద్‌ను తీర్చిదిద్దేలా తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తున్నదని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు చెప్పారు. క్వాంటం టెక్నాలజీలో తెలంగాణను గ్లోబల్ లీడర్‌గా మార్చేలా నిపుణులు, పరిశ్రమల భాగస్వామ్యంతో దేశంలోనే తొలిసారిగా లాంగ్ టర్మ్ క్వాంటం స్ట్రాటజీని రూపొందించామన్నారు. అప్పట్లో విద్యుత్, ఇంటర్నెట్ లాంటి ఆవిష్కరణలు ప్రపంచం రూపురేఖలు మార్చాయన్నారు. అదే తరహాలో రాబోయే రోజుల్లో క్వాంటం టెక్నాలజీ కూడా అనేక మార్పులకు శ్రీకారం చుట్టబోతున్నదన్నారు. ఏఐ, క్వాంటం టెక్నాలజీ తదితర కటింగ్ ఎడ్జ్ టెక్నాలజీస్‌లో తెలంగాణను గ్లోబల్ లీడర్‌గా మార్చేలా పకడ్బందీ ప్రణాళికలు రూపొందించి అమలు చేస్తున్నామన్నారు. లాంగ్ టర్మ్ క్వాంటం స్ట్రాటజీలో భాగంగా రీసెర్చ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, సైబర్ సెక్యూరిటీ, లైఫ్ సైన్సెస్ యాక్సిలరేషన్, టాలెంట్ పైప్‌లైన్ తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారించామన్నారు. ఈ టెక్నాలజీలో దేశానికి ఒక బెంచ్ మార్క్ సెట్ చేసేలా ప్రత్యేకంగా సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌కు కూడా శ్రీకారం చుట్టామన్నారు. వచ్చే ఆర్థిక సంవత్సరం నుంచి స్టార్టప్స్, కొత్త ఆలోచనలకు భరోసానిచ్చేలా ఫండ్స్ ఆఫ్ ఫండ్స్‌ను ప్రారంభించబోతున్నట్లు చెప్పారు. ఇండస్ట్రీ డే పేరిట ప్రతి వారంలో ఒకరోజు అధికారులు, ప్రతి నెలలో ఒక రోజు సంబంధిత మంత్రి పారిశ్రామికవేత్తలతో ప్రత్యేకంగా సమావేశమవుతారన్నారు.

# దేశంలో పెరుగుతున్న నాడీ సంబంధిత వ్యాధులు.. ప్రతి మూడు కుటుంబాల్లో ఒకరికి..!

గుండెజబ్బులు, మధుమేహం, క్యాన్సర్ తర్వాత భారత్‌లో నాడీ సంబంధిత వ్యాధుల ప్రమాదం పెరిగింది. ప్రపంచ ఆరోగ్య సంస్థ గ్లోబల్ స్టేటస్ రిపోర్ట్ ఆన్ న్యూరాలజీ 2025 నివేదిక ప్రకారం.. గత మూడు దశాబ్దాల్లో భారత్‌లో నాడీ సంబంధిత వ్యాధులు దాదాపు రెట్టింపయ్యాయి. ప్రతి సంవత్సరం దాదాపు 2.5 మిలియన్ల మంది భారతీయులు స్ట్రోక్స్‌తో బాధపడుతున్నారు. అయితే చిత్తవైకల్యం, మైగ్రేన్స్, మూర్ఛ వంటి వ్యాధులు సైతం వేగంగా పెరుగుతున్నాయి. భారత్‌లోని మూడు కుటుంబాల్లో ఒకటి ఏదో రకమైన మెదడు సంబంధిత వ్యాధితో బాధపడుతున్నారు. తక్షణ విధాన పరమైన చర్యలు చేపట్టకపోతే రాబోయే దశాబ్దంలో ఈ సమస్య మరణాలకు, వైకల్యానికి ప్రధాన కారణం కావొచ్చని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

తాజా డేటా ప్రకారం.. ప్రతి నాలుగు నిమిషాలకు ఒక భారతీయుడు స్ట్రోక్‌తో మరణిస్తున్నాడు. 80 లక్షల మంది సీనియర్ సిటిజన్స్ అల్జీమర్స్, చిత్తవైకల్యంతో బాధపడుతున్నారని అంచనా. ఈ సంఖ్య 2050 నాటికి 3కోట్లకు చేరుతుందని అంచనా. దాదాపు 15 కోట్ల మంది భారతీయులు ఎక్కువగా మహిళలు సాధారణ లేదంటే దీర్ఘకాలిక తలనొప్పి, మైగ్రేన్‌తో బాధపడుతున్నారు. దేశంలో దాదాపు 1.2 కోట్ల మంది మూర్ఛ వ్యాధితో బాధపడుతున్నారు. కానీ, ఇందులో సగానికిపైగా చికిత్స తీసుకోవడం లేదు. పట్టణ వృద్ధ జనాభాలో పార్కిన్సన్స్, డయాబెటిక్ న్యూరోపతి కేసులు సైతం వేగంగా పెరుగుతున్నాయి. దేశంలో లక్ష మంది జనానికి 0.3 మంది మాత్రమే న్యూరాలజిస్టులు ఉన్నారు. 70శాతం జనాభా నివసించే గ్రామీణ ప్రాంతాల్లో పరిస్థితి మరింత తీవ్రంగా ఉంది. పెద్ద జిల్లాల్లో ఒక్క న్యూరాలిజస్ట్ కూడా అందుబాటులో లేరు. నేషనల్ మెడికల్ జర్నల్ ఆఫ్ ఇండియా ప్రకారం.. దేశంలో మొత్తం న్యూరాలజిస్ట్‌ల సంఖ్య సుమారు 35వేలు. కనీసం 50వేల మంది నిపుణులు అవసరమని భావిస్తున్నారు.



మిలియన్ల మంది రోగులు మధుమేహం, ఒత్తిడి, సాధారణ తలనొప్పి ప్రారంభ లక్షణాలు తప్పుగా భావిస్తారు. చికిత్స తీసుకోవడంలో ఆలస్యం చేస్తున్నారు. శాశ్వత వైకల్యం, మరణం ప్రమాదం పెరుగుతుంది. నివేదిక ప్రకారం.. దేశవ్యాప్తంగా ప్రధాన ఆసుపత్రుల్లో 20శాతం మాత్రమే స్ట్రోక్స్ యూనిట్స్ ఉన్నాయి. పునరావాస కేంద్రాలు, పిల్లల న్యూరాలజీ సేవలు, పాలియేటివ్ కేర్ ఎక్కువగా మెట్రోపాలిటన్ ప్రాంతాలకే పరిమితం. గ్రామీణ ఆరోగ్య గణాంకాలు 2024 ప్రకారం.. 600 కంటే ఎక్కువ జిల్లాల్లో మెదడు వ్యాధులకు ప్రత్యేక చికిత్సా సౌకర్యాలు అందుబాటులో లేవు. భారత్‌లో నాడీ సంబంధిత వ్యాధులు కేవలం ఆరోగ్య సమస్యగానే కాకుండా.. సామాజిక, ఆర్థిక విపత్తుగా మారుతున్నాయని నివేదిక హెచ్చరిస్తోంది. మెదడు ఆరోగ్యాన్ని ఇప్పుడు జాతీయ ఆరోగ్య విధానంలో కేంద్రంగా ఉంచకపోతే.. అది 2035 నాటికి మరణానికి, వైకల్యానికి ప్రధాన కారణం కావొచ్చు. మెదడు ఆరోగ్యాన్ని నిపుణుల ఆధారిత ఆందోళనగా కాకుండా.. ప్రజారోగ్య హక్కుగా గుర్తించాల్సిన సమయం ఆసన్నమైంది.

# తాజాగా ట్రై చేయండి



చాలా మంది బిజీ లైఫ్‌లో పడిపోయి ఏ రోజుకారోజు తినాల్సిన తాజా కూరగాయలు, పండ్లను వారానికి సరిపడా తీసుకొచ్చి ఫ్రిజ్‌లో నిల్వచేసుకుంటున్నారు. ఎంత ఫ్రిజ్‌లో స్టోర్ చేసినా వారం తిరిగేసరికి అవి తాజాదనం కోల్పోతాయి. కొంతమంది కూరగాయలు తీసుకురాగానే అన్నింటినీ ఒకే ట్రేలో వేసి స్టోర్ చేస్తుంటారు. దీనివల్ల త్వరగా పాడైపోవడం ఖాయం. అలాకాకుండా ఎక్కువ రోజులపాటు కూరగాయలు పాడవకుండా తాజాగా ఉండాలంటే కొన్ని టిప్స్‌ను పాటిస్తే సరిపోతుంది.

ఐస్ క్యూబ్ ట్రేడ్: నెలల తరబడి కూరగాయలు తాజాగా ఉండాలంటే.. వాటిని కట్ చేసి ఐస్ ట్రేలో వేసి నూనె, నీరు వేసి ఫ్రీజ్ చేయండి. వీటిని మీరు కావాలనుకున్నప్పుడు డైరెక్ట్ గా వంటల్లో వేయండి. అయితే, నూనె వేసి ఫ్రీజ్ చేసినప్పుడు వంటల్లో వేసే నూనె ఎకువగా వేయకుండా జాగ్రత్తపడాలి. దీంతో ఆయిల్ ఎకువగా ఉండకుండా రుచికరంగా ఉంటుంది.

తడిపిపెట్టి: కొత్తిమీర, మెంతి, పుదీనా తదితర ఆకుకూరలు నిల్వ చేయడానికి వాటి చుట్టూ పేపర్ టవల్‌ని తడిపి చుట్టండి. లేదంటే ఓ అంగుళం నీరు ఉన్న గ్లాసులో నిలువుగా పెట్టి స్టోర్ చేయండి. దీనివల్ల అవి ఎక్కువ రోజులు తాజాగా ఉంటాయి. కంటెయినర్స్‌లో: ఎక్కువ మొత్తంలో తీసుకునే ఆహారపదార్థాలు చాలా రోజులు నిల్వచేయాలంటే గాలి చొరబడని కంటెయినర్స్‌లో భద్రపరచాలి. ఎయిర్ కంటెయినర్స్‌లో బెర్రీస్, టమాటలు, పుట్టగొడుగులు, మసాలా దినుసులను స్టోర్ చేస్తే.. అవి చాలాకాలం మన్నుతాయి.

# జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి చొరవ చూపండి

## గవర్నర్‌కు డబ్ల్యూజేఐ వినతి

## అక్రిడిటేషన్లు, హెల్త్ కార్డుల జారీలో జాప్యంపై ఫిర్యాదు



హైదరాబాద్, డిసెంబర్ 04 (తీన్మార్ న్యూస్): తెలంగాణ రాష్ట్రంలో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలు, అక్రిడికేషన్లు, హెల్త్‌కార్డుల జారీకి చర్యలు తీసుకోవాలని రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మను బీఎంఎస్ అనుబంధ వర్కింగ్ జర్నలిస్ట్ ఆఫ్ ఇండియా తెలంగాణ రాష్ట్ర శాఖ కోరింది. గురువారం ఆ యూనియన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు నందనం కృపాకర్, అధ్యక్షుడు రాణా ప్రతాప్, ప్రధాన కార్యదర్శి రావికంటి శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు తాడూరు కరుణాకర్, కార్యదర్శి ప్రమోద్‌కుమార్, కప్పర ప్రసాద్ తదితరులతో కూడిన ప్రతినిధి బృందం లోక్ భవన్‌లో గవర్నర్‌ను కలిసి వినతిపత్రం సమర్పించింది. జర్నలిస్టుల అక్రిడికేషన్ల ప్రక్రియలో రెండేళ్లుగా జరుగుతున్న జాప్యాన్ని గవర్నర్ దృష్టికి తీసుకువచ్చింది. ఇటీవల కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన 4 లేబర్ కోడ్‌లలో ఎలక్ట్రానిక్, డిజిటల్, వెబ్ మీడియాకు అవకాశం కల్పించడాన్ని స్వాగతిస్తున్నామని తెలిపింది. తెలంగాణ మీడియా అక్రిడిటేషన్ పాలసీలో కేంద్ర ప్రభుత్వ నిర్ణయం మేరకు డిజిటల్, వెబ్ జర్నలిస్టులకు అవకాశం కల్పించాలని కోరింది. ఆరోగ్య బీమా అమలులో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా గ్రామీణ జర్నలిస్టులకు శాపంగా పరిణమించిందని, అర్హులైన జర్నలిస్టులందరికీ ప్రభుత్వం హెల్త్‌కార్డులు జారీ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని యూనియన్ నేతలు కోరారు. అలాగే రాష్ట్రంలోని అనేక జిల్లాల్లో జర్నలిస్టుల నివేశన స్థలాల సమస్యలు ఏళ్ల తరబడి కొలిక్కిరాకపోవడం వల్ల సొంతింటి కల నెరవేరడం లేదని, ఈ విషయంలో సత్వర నిర్ణయం తీసుకునే విధంగా ప్రభుత్వానికి సూచన చేయాలని విజ్ఞప్తి చేశారు.

**మెట్రోలో ఫ్రీ జర్నీ కల్పించండి**

హైదరాబాద్ కేంద్రంగా పనిచేస్తున్న జర్నలిస్టులకు మెట్రో రైల్‌లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాలని గవర్నర్‌ను డబ్ల్యూజేఐ నేతలు కోరారు. జాతీయ రహదారులపై టోల్ ప్లాజాల వద్ద జర్నలిస్టులకు రాయితీ కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్రంలో స్థానిక దినపత్రికల మనుగడ కోసం సమాచార శాఖ కార్యాలయంలో ఎన్‌ప్యానల్‌మెంట్ వేగవంతం చేయాలని, అర్హత గల పత్రికలకు పెరిగిన ధరలకు అనుగుణంగా రేట్ కార్డు పెంచాలని కోరారు.

# అఖండ-2'కు తెలంగాణ సర్కార్ గుడ్ న్యూస్

## టికెట్ రేట్ల పెంపునకు ఓకే

## మూడు రోజుల పాటు ధరల పెంపునకు గ్రీన్ సిగ్నల్

## సింగిల్ స్క్రీన్లలో రూ. 50, మల్టీప్లెక్స్‌లో రూ. 100 అదనం



హైదరాబాద్, డిసెంబర్ 04 (తీన్మార్ న్యూస్): నందమూరి బాలకృష్ణ ప్రధాన పాత్రలో వస్తోన్న అఖండ-2 చిత్రానికి తెలంగాణ ప్రభుత్వం శుభవార్త చెప్పింది. తెలంగాణలో అఖండ-2 సినిమాకు టికెట్ రేట్స్ పెంచుకునేందుకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. డిసెంబర్ 4న రాత్రి 8 గంటల షోకు పర్మిషన్ ఇవ్వడంతో పాటు టికెట్ రేట్ రూ.600 వరకు పెంచుకునేందుకు వెసులుబాటు కల్పించారు. ఈ మేరకు గురువారం ప్రభుత్వం జీవో జారీ చేసిది. విడుదలైన రోజు నుండి 3 రోజుల పాటు సింగిల్ స్క్రీన్ థియేటర్లలో రూ.50, మల్టీప్లెక్స్‌లో రూ.100 పెంచుకునేందుకు అనుమతి ఇచ్చారు. పెంచిన టికెట్ రేట్ల నుండి 20 శాతం మూవీ ఆర్టిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్‌కు ఇవ్వాలని తెలంగాణ ప్రభుత్వం కండిషన్ పెట్టింది. ఆ కండిషన్ ప్రకారం 20 శాతం అఖండ-2 నిర్మాతలు మూవీ ఆర్టిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ కోసం ఇచ్చారా లేదా అనేది తేలాల్సి ఉంది.

# పుతిన్‌కు ప్రధాని అపూర్వ స్వాగతం.. రష్యా ఫిదా




న్యూ ఢిల్లీ, డిసెంబర్ 04 (తీన్మార్ న్యూస్): రష్యా అధ్యక్షుడు పుతిన్ భారత పర్యటనకు వచ్చారు. ఢిల్లీ సమీపంలోని పాలం ఎయిర్‌ఫోర్స్ స్టేషన్‌లో దిగిన ఆయనకు ప్రధాని నరేంద్ర మోడీ స్వయంగా స్వాగతం పలికారు. రష్యా ఉక్రెయిన్ యుద్ధం తరువాత దాదాపు నాలుగేళ్ల తరువాత పుతిన్ ఇండియాలో పర్యటిస్తున్నారు. అయితే పుతిన్‌కు మోడీ స్వయంగా స్వాగతం పలకడంపై రష్యా అధ్యక్ష కార్యాలయం స్పందించింది. మోడీ స్వయంగా వెల్‌కమ్ చెబుతారని ఊహించలేదని పేర్కొన్నారు. ఇది రెండు దేశాల మధ్య బంధాన్ని మరింత బలపరుస్తుందని వెల్లడించింది. ఎయిర్‌పోర్టు నుంచి ఒకే కారులో మోడీ, పుతిన్ ప్రయాణించారు. పుతిన్‌కు మోడీ ప్రత్యేక విందు ఏర్పాటు చేశారు. ఇంధనం, పరిశ్రమలు, అంతరిక్షం, వ్యవసాయం తదితర రంగాల్లో అనేక ఉమ్మడి ప్రాజెక్టులు పూర్తి చేసుకోవడమే లక్ష్యంగా ఇరుదేశాలు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. భారత్ నుంచి దిగుమతులు మరింత పెంచుకునే అంశం పైనా చర్చలు జరపనున్నట్లు వెల్లడించారు.

# దక్షిణాఫ్రికాపై కోహ్లీ ఆధిపత్యం..

భారత క్రికెట్ 'రన్ మెషిన్' విరాట్ కోహ్లీ మరోసారి మైదానంలో తన ఆధిపత్యాన్ని చాటుతున్నాడు. దక్షిణాఫ్రికాతో రాయ్‌పూర్‌లో జరిగిన రెండో వన్డే మ్యాచ్‌లో కోహ్లీ అద్భుతమైన 102 పరుగులు చేసి తన అంతర్జాతీయ కెరీర్‌లో 84వ శతకం సాధించాడు. ఈ సిరీస్‌లో అతని ఫామ్ అద్భుతంగా ఉంది, ఎందుకంటే మొదటి మ్యాచ్ తర్వాత వరుసగా రెండో మ్యాచ్‌లోనూ అతని బ్యాట్ నుంచి సెంచరీ వచ్చింది. ఈ సెంచరీతో కోహ్లీ వన్డే క్రికెట్‌లో మొత్తం 53 సెంచరీలు పూర్తి చేశాడు. ఆస్ట్రేలియా పర్యటనలో ప్రారంభ వైఫల్యం తర్వాత విరాట్ కోహ్లీ అద్భుతంగా పుంజుకున్నాడు. దక్షిణాఫ్రికాతో జరుగుతున్న సిరీస్‌లో అతని బ్యాట్ ఫైర్ మీద ఉంది. రాయ్‌పూర్‌లో చేసిన 102 పరుగుల సెంచరీతో ఇప్పుడు ఆఫ్రికన్ జట్టుపై అతని వన్డే సెంచరీల సంఖ్య 7కి చేరుకుంది. ఈ ప్రదర్శనతో కోహ్లీ 2027 వన్డే ప్రపంచ కప్‌లో భారత్ కోసం కీలక పాత్ర పోషించడానికి సిద్ధంగా ఉన్నాడని స్పష్టంగా తెలుస్తోంది. వన్డే ఫార్మాట్‌లో సెంచరీల రికార్డులో విరాట్ కోహ్లీ ప్రస్తుతం అగ్రస్థానంలో ఉన్నాడు. గణాంకాలను పరిశీలిస్తే, కోహ్లీకి శ్రీలంక బౌలర్లు బాగా నచ్చారు. అతను శ్రీలంకతో ఆడిన 56 మ్యాచ్‌లలో 54 ఇన్నింగ్స్‌లలో అత్యధికంగా 10 సెంచరీలు సాధించాడు. ఆ తర్వాత వెస్టిండీస్ ఉంది, దీనిపై కోహ్లీ 43 మ్యాచ్‌ల్లో 9 సెంచరీలు నమోదు చేశాడు. వన్డే సెంచరీలలో సచిన్ టెండూల్కర్ (49) రెండో స్థానంలో, రోహిత్ శర్మ (33) మూడో స్థానంలో ఉన్నారు. రాయ్‌పూర్‌లో 102 పరుగులు చేసి అవుటైన కోహ్లీకి ఇప్పుడు విశాఖపట్నంలో జరిగే మూడో వన్డేలో చరిత్ర సృష్టించే సువర్ణావకాశం ఉంది. అంతర్జాతీయ క్రికెట్ మూడు ఫార్మాట్‌లలో (టెస్ట్, వన్డే, టీ20) కలిపి 28,000 పరుగులు పూర్తి చేయడానికి కోహ్లీకి ఇప్పుడు కేవలం 90 పరుగులు మాత్రమే అవసరం. మూడో మ్యాచ్‌లో ఈ పరుగులు చేస్తే సచిన్ టెండూల్కర్, కుమార సంగక్కర తర్వాత ఈ ఘనత సాధించిన ప్రపంచ మూడో బ్యాట్స్‌మెన్‌గా నిలుస్తాడు. దక్షిణాఫ్రికాపై 33 వన్డేల్లో, విరాట్ కోహ్లీ 31 ఇన్నింగ్స్‌లలో 1741 పరుగులు చేశాడు, 50ం పరుగుల 15 సార్లు సాధించాడు, ఇది ప్రోటీస్‌పై ఏ భారతీ-య బ్యాట్స్‌మన్ చేసిన అత్యధిక స్కోరు. రాయ్‌పూర్‌లో తన సెంచరీతో, విరాట్ కోహ్లీ ఇప్పుడు 34 వేర్వేరు వేదికల్లో వన్డే సెంచరీలు సాధించాడు, వివిధ మైదానాల్లో అత్యధిక సెంచరీలు చేసిన టెండూల్కర్ రికార్డును సమం చేశాడు.



## అనుష్క మద్దతుకు నెటిజన్లు ఫిదా

దక్షిణాఫ్రికాతో రాయ్‌పూర్ వేదికగా జరిగిన రెండో వన్డేలో టీమిండియా ఓటమి పాలైనప్పటికీ, స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ తన అద్భుత శతకంతో అభిమానులను అలరించాడు. ఈ మ్యాచ్‌లో కోహ్లీ సెంచరీ సాధించిన వెంటనే ఆయన భార్య, బాలీవుడ్ నటి అనుష్క శర్మ సోషల్ మీడియా వేదికగా తన ఆనందాన్ని వ్యక్తం చేశారు. విరాట్ కోహ్లీ తన 53వ వన్డే శతకాన్ని (ఓవరాల్‌గా 86వ అంతర్జాతీయ సెంచరీ) పూర్తి చేసుకున్న కాసేపటికే, అనుష్క శర్మ తన ఇన్‌స్టాగ్రామ్ స్టోరీలో ఒక ప్రత్యేక పోస్ట్ పెట్టారు. మైదానంలో విరాట్ కోహ్లీ బ్యాట్ పైకెత్తి ప్రేక్షకులకు అభివాదం చేస్తున్న ఫోటోను షేర్ చేసిన ఆమె, దానికి 'హార్ట్' , 'చప్పట్లు' ఎమోజీలను జత చేశారు. ఎలాంటి రాతపూర్వక క్యాప్షన్ లేకపోయినా, ఈ ఎమోజీలతోనే ఆమె తన భర్త ప్రదర్శన పట్ల ఎంత గర్వంగా ఉందో తెలియజేశారు. ప్రస్తుతం ఈ స్క్రీన్ షాట్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఈ మ్యాచ్‌లో విరాట్ కోహ్లీ (102), రుతురాజ్ గైక్వాడ్ (105) సెంచరీలతో చెలరేగడంతో భారత్ 358 పరుగుల భారీ స్కోరు సాధించింది. అయితే, బౌలర్ల వైఫల్యం కారణంగా దక్షిణాఫ్రికా ఈ లక్ష్యాన్ని ఛేదించి 4 వికెట్ల తేడాతో విజయం సాధించింది. జట్టు ఓడిపోయినప్పటికీ, కోహ్లీ పోరాటపటిమకు, అనుష్క మద్దతుకు నెటిజన్లు ఫిదా అవుతున్నారు. గత ఆదివారం రాంచీలో జరిగిన తొలి మ్యాచ్‌లో భారత్ 17 పరుగుల తేడాతో విజయం సాధించింది. దీంతో, డిసెంబర్ 6, శనివారం విశాఖపట్నంలో జరగనున్న మూడవ, చివరి మ్యాచ్ సిరీస్ విజేతను నిర్ణయించనుంది. సిరీస్ ఆరంభ మ్యాచ్‌లో విరాట్ కోహ్లీ తన 52వ శతకాన్ని సాధించి, భారత్‌ను 349/8 స్కోరుకు చేర్చడంతో అతనికి 'మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డు లభించింది. ఆ మ్యాచ్‌లో దక్షిణాఫ్రికా తమ ఇన్నింగ్స్‌లోని 50వ ఓవర్లో 332 పరుగులకు ఆలౌట్ అయింది. ఇదిలా ఉండగా, డిసెంబర్ 11న తమ 8వ వివాహ వార్షికోత్సవాన్ని జరుపుకోనున్న అనుష్క, విరాట్ లండన్‌కు మకాం మార్చినట్లు వార్తలు వస్తున్నాయి. ఈ జంట డిసెంబర్ 2017లో ఇటలీలో అంగరంగ వైభవంగా వివాహం చేసుకున్నారు. వీరికి 2021లో కుమార్తె 'వామిక', 2024 ఫిబ్రవరిలో రెండవ సంతానంగా కుమారుడు 'అకాయ్' జన్మించిన సంగతి తెలిసిందే.

## ఆసీస్ గడ్డపై రూట్ సెంచరీ




2025 యాషెస్ సిరీస్‌లో ఆస్ట్రేలియా- ఇంగ్లాండ్ మధ్య రెండో టెస్టులో తొలి రోజు ఆట ముగిసింది. తొలి ఇన్నింగ్స్‌లో తొలుత బ్యాటింగ్ చేస్తున్న ఇంగ్లాండ్ 325-9 స్కోర్‌తో ఉంది. క్రీజులో జో రూట్ (135 పరుగులు), జోఫ్రా ఆర్చర్ (32 పరుగులు) ఉన్నారు. ఆసీస్ బౌలర్లలో మిచెల్ స్టార్క్ 6, మిచెల్ నజీర్, స్కాట్ బొలాండ్ చెరో 1 వికెట్ దక్కించుకున్నారు. తొలి ఇన్నింగ్స్‌లో రూట్ బ్యాటింగే హైలైట్. తన టెస్టు కెరీర్‌లో తొలిసారి ఆస్ట్రేలియా గడ్డపై సెంచరీ సాధించాడు. ఆస్ట్రేలియాలో రూట్ శతకం నమోదు చేసేందుకు 30 ఇన్నింగ్స్‌లు తీసుకున్నాడు. అలాగే రూట్ కెరీర్‌లో ఇది 40వ టెస్టు సెంచరీ కావడం విశేషం. కెరీర్‌లో లోటుగా మారిన ఈ సెంచరీని సాధించేందుకు జోరూట్‌కు తాజా పర్యటనలో మూడు ఇన్నింగ్స్‌ల సమయం పట్టింది. తొలి టెస్ట్‌లో దారుణంగా విఫలమైన జోరూట్.. పింక్ బాల్ టెస్ట్‌లో తన ట్రేడ్ మార్క్ బ్యాటింగ్‌తో ఆకట్టుకున్నాడు. మిచెల్ స్టార్క్ ధాటికి ఆదిలోనే బెన్ డకెట్, ఓలీ పోప్ దకౌటవ్వగా.. జాక్ క్రాలీ(76)తో కలిసి జోరూట్ జట్టును ఆదుకున్నాడు. మూడో వికెట్‌కు 107 పరుగుల భాగస్వామ్యాన్ని అందించాడు. జాక్ క్రాలీ వెనుదిరిగినా.. హ్యారీ బ్రూక్(31), బెన్ స్టోక్స్(19), విల్ జాక్స్(19), జోఫ్రా ఆర్చర్(32 బ్యాటింగ్)ల సాయంతో విలువైన భాగస్వామ్యాలను నెలకొల్పాడు. ఈ క్రమంలో 83 బంతుల్లో హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్న జోరూట్.. 181 బంతుల్లో శతకాన్ని పూర్తి చేశాడు. ఈ భారీ ఇన్నింగ్స్‌తో ఆస్ట్రేలియా గడ్డపై 1000 పరుగుల మార్క్‌ను అందుకున్నాడు. ఇప్పటి వరకు ఆసీస్ గడ్డపై 30 ఇన్నింగ్స్‌లు ఆడిన జోరూట్ 1006 పరుగులు చేశాడు. ఇందులో తాజా సెంచరీతో పాటు 9 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్‌లో జోరూట్‌కు ఇది 22వ సెంచరీ. ఇప్పటికే ఈ జాబితాలో అగ్రస్థానంలో ఉన్న జోరూట్.. తన స్థానాన్ని మరింత పదిలం చేసుకున్నాడు. మరే బ్యాటర్ కూడా అతనికి దరిదాపుల్లో లేడు. డబ్ల్యూటీసీ చరిత్రలో 129 ఇన్నింగ్స్‌లు ఆడిన జోరూట్ 22 శతకాలు చేయగా.. స్టీవ్ స్మిత్ 13, మార్నస్ లబుషేన్ 11, కేన్ విలియమ్సన్ 11, శుభ్‌మన్ గిల్ 10 సెంచరీలతో తర్వాతి స్థానంలో నిలిచారు. అంతర్జాతీయ క్రికెట్‌లో ఇంగ్లండ్ తరఫున అత్యధిక సెంచరీలు బాదిన బ్యాటర్ల జాబితాలో జోరూట్(59ి) అగ్రస్థానంలో కొనసాగతుండగా.. అలిస్టర్ కుక్(38), కెవిన్ పీటర్సన్(32), గ్రహమ్ కోచ్(28), ఆండ్రూ స్ట్రాస్(27) తర్వాతి స్థానాల్లో ఉన్నారు. అంతర్జాతీయ క్రికెట్‌లో 100 సెంచరీలతో సచిన్ టెండూల్కర్ అగ్రస్థానంలో ఉండగా.. విరాట్ కోహ్లీ(84), రికీ పాంటింగ్(71), కుమార సంగక్కర(63), జాక్వాస్ కల్లిస్(62), జోరూట్(59ి) తర్వాతి స్థానాల్లో ఉన్నారు. జోరూట్ సెంచరీతో తొలి రోజు ఆట ముగిసే సమయానికి ఇంగ్లండ్ 74 ఓవర్లలో 9 వికెట్లకు 325 పరుగులు చేసింది. క్రీజులో జోరూట్(135 బ్యాటింగ్), జోఫ్రా ఆర్చర్(32 బ్యాటింగ్) ఉన్నాడు. ఆసీస్ బౌలర్లలో మిచెల్ స్టార్క్(6/71) ఆరు వికెట్లు తీయగా.. మైఖేల్ నెజర్, స్కాట్ బోలాండ్ తలో వికెట్ తీసారు.

## సెలెక్టర్లపై రింకూ అభిమానుల ఆగ్రహం



దక్షిణాఫ్రికాతో జరిగే ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌కు బీసీసీఐ జట్టును ప్రకటించింది. సూర్యకుమార్ యాదవ్ 15 మంది ఆటగాళ్లకు కెప్టెన్‌గా వ్యవహరించనున్నాడు, శుభ్‌మన్ గిల్ వైస్ కెప్టెన్‌గా, హార్దిక్ పాండ్యా తిరిగి జట్టులోకి వచ్చారు. రింకు సింగ్‌ను జట్టు నుంచి తొలగించడంపై చాలా మంది అభిమానులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు, సోషల్ మీడియాలో సెలెక్టర్లను విమర్శిస్తున్నారు. రింకు సింగ్ ఫినిషర్ పాత్ర పోషిస్తున్నాడు, అయితే అతనికి ప్లేయింగ్ ఎలెవెన్‌లో స్థిరమైన అవకాశాలు రాలేదు. హార్దిక్ పాండ్యా గాయం కారణంగా అతను కేవలం ఆసియా కప్ ఫైనల్‌లో మాత్రమే ఆడే అవకాశం లభించింది. ఈ సంవత్సరం, రింకు ఆరు టీ20లలో ఆడాడు, వాటిలో మూడు మ్యాచ్‌లలో బ్యాటింగ్ చేశాడు. అతనికి పరిమిత అవకాశాలు లభించినప్పటికీ, అతను చాలా మ్యాచ్‌లలో తనదైన ముద్ర వేశాడు. ఇప్పుడు, దక్షిణాఫ్రికాతో జరిగే టీ20 సిరీస్ నుంచి తొలగించడంతో, అతని అభిమానులు సెలెక్టర్లపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఒక వినియోగదారుడు రింకు సింగ్ టీ20 గణాంకాలను ప్రస్తావిస్తూ, అతను టీ20లలో భారతదేశపు అత్యుత్తమ ఫినిషర్ అని పేర్కొన్నాడు, అయినప్పటికీ అతన్ని తొలగించారు. మరొక వినియోగదారుడు చీఫ్ సెలెక్టర్, హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్‌పై తమకు నచ్చిన ఆటగాళ్లను ఎంచుకున్నారని ఆరోపించారు. మరొక వినియోగదారుడు వాషింగ్టన్ సుందర్, అక్షర్ పటేల్ చివరి ఓవర్లలో వేగంగా పరుగులు చేయలేరని, సంజు శామ్సన్ కూడా ఫినిషర్ కాదని రాశారు. రింకు సింగ్ 35 మ్యాచ్‌లలో 25 ఇన్నింగ్స్‌లలో మొత్తం 550 పరుగులు చేశాడు. ఈ ఫార్మాట్‌లో అతని అత్యధిక స్కోరు 69ి, అతని స్ట్రైక్ రేట్ 161.76, సగటు 42.30. అతను టీ20 అంతర్జాతీయ మ్యాచ్‌లలో మూడు అర్ధ సెంచరీలు సాధించాడు.

## టీ20 క్రికెట్‌లో రోహిత్ రీఎంట్రీకి రెడీ



టీమిండియా టెస్టు, వన్డే కెప్టెన్ రోహిత్ శర్మ సంచలన నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. అంతర్జాతీయ టీ20లకు వీడ్కోలు పలికిన ఈ స్టార్ బ్యాటర్, దేశవాళీ టీ20 టోర్నమెంట్ అయిన సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలో ఆడేందుకు సిద్ధంగా ఉన్నట్లు వార్తలు వస్తున్నాయి. రోహిత్ శర్మ తన సొంత జట్టు ముంబై తరఫున సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీ నాకౌట్ మ్యాచ్‌లలో ఆడేందుకు ఆసక్తి చూపించినట్లు సమాచారం. ఈ విషయాన్ని ముంబై క్రికెట్ అసోసియేషన్ వర్గాలు ధృవీకరించినట్లు జాతీయ మీడియాలో కథనాలు వచ్చాయి. ముంబై జట్టు లీగ్ దశలో అద్భుత ప్రదర్శనతో నాకౌట్‌కు చేరడం ఖాయంగా కనిపిస్తోంది. సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీ నాకౌట్ మ్యాచ్‌లు డిసెంబర్ 12 నుంచి 18 మధ్య జరగనున్నాయి. ప్రస్తుతం రోహిత్ శర్మ దక్షిణాఫ్రికాతో వన్డే సిరీస్ ఆడుతున్నారు. ఈ సిరీస్ డిసెంబర్ 6న ముగుస్తుంది. ఆ తర్వాత రోహిత్ ముంబై జట్టుకు అందుబాటులో ఉంటారు. 2024 టీ20 వరల్డ్ కప్ విజయానంతరం రోహిత్ శర్మ అంతర్జాతీయ టీ20లకు గుడ్ బై చెప్పిన సంగతి తెలిసిందే. ఇప్పుడు మళ్లీ టీ20 ఫార్మాట్‌లో బ్యాట్ పట్టుకునేందుకు సిద్ధమవ్వడం అభిమానుల్లో ఆసక్తిని రేకెత్తిస్తోంది. రాబోయే ఐపీఎల్ సీజన్‌కు సన్నాహకంగా రోహిత్ ఈ నిర్ణయం తీసుకుని ఉండవచ్చని క్రికెట్ విశ్లేషకులు భావిస్తున్నారు. ఏది ఏమైనా, హిట్ మ్యాన్ మరోసారి టీ20ల్లో మెరుపులు మెరిపించనుండటం ముంబై జట్టుకు అదనపు బలాన్ని చేకూర్చనుంది.

## డెవాల్డ్ బ్రెవిస్ బ్యాటింగ్ మైండ్ బ్లోయింగ్

### టీమిండియా మాజీ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్

సౌతాఫ్రికా యువ బ్యాటర్, చెన్నై సూపర్ కింగ్స్ హిట్టర్ డెవాల్డ్ బ్రెవిస్‌పై టీమిండియా మాజీ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ ప్రశంసల జల్లు కురిపించాడు. భారత్‌తో రాయ్‌పూర్ వేదికగా జరిగిన రెండో వన్డేలో అతని బ్యాటింగ్ అద్భుతంగా ఉందని కొనియాడాడు. ఈ మ్యాచ్‌లో సమష్టిగా రాణించిన సౌతాఫ్రికా 4 వికెట్ల తేడాతో విజయం సాధించిన విషయం తెలిసిందే. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన భారత్ నిర్ణీత 50 ఓవర్లలో 5 వికెట్లకు 358 పరుగుల భారీ స్కోర్ చేసింది. విరాట్ కోహ్లీ(93 బంతుల్లో 7 ఫోర్లు, 2 సిక్స్‌లతో 102), రుతురాజ్ గైక్వాడ్(83 బంతుల్లో 12 ఫోర్లు, 2 సిక్స్‌లతో 105) సెంచరీలతో చెలరేగగా.. కెప్టెన్ కేఎల్ రాహుల్(43 బంతుల్లో 6 ఫోర్లు, 2 సిక్స్‌లతో 66 నాటౌట్) హాఫ్ సెంచరీతో సత్తా చాటాడు. సౌతాఫ్రికా బౌలర్లలో మార్కో యాన్సెన్(2/63) రెండు వికెట్లు తీయగా.. నంద్రే బర్గర్(1/43), లుంగి ఎంగిడి(1/51) చెరో వికెట్ తీసారు. అనంతరం సౌతాఫ్రికా 49.2 ఓవర్లలో 6 వికెట్లకు 362 పరుగులు చేసి గెలుపొందింది. ఓపెనర్ ఎయిడెన్ మార్క్రమ్(98 బంతుల్లో 10 ఫోర్లు, 4 సిక్స్‌లతో 110) సెంచరీతో చెలరేగగా.. మాథ్యూ బ్రిట్జ్‌కే(64 బంతుల్లో 5 ఫోర్లతో 68), డెవాల్డ్ బ్రెవిస్(34 బంతుల్లో ఫోర్, 5 సిక్స్‌లతో 54) హాఫ్ సెంచరీలతో రాణించారు. భారత బౌలర్లలో అర్ష్‌దీప్ సింగ్, ప్రసిధ్ కృష్ణ రెండేసి వికెట్లు తీయగా.. హర్షిత్ రాణా, కుల్దీప్ యాదవ్ చెరో వికెట్ పడగొట్టారు. కోహ్లీ, రుతురాజ్ గైక్వాడ్ శతకాలతో చెలరేగినా తనను డెవాల్డ్ బ్రెవిస్ బ్యాటింగ్ ఆకట్టుకుందని అశ్విన్ ట్వీట్ చేశాడు. అతని బ్యాటింగ్ బాక్సాఫీస్ హిట్ అని ఎక్స్‌వేదికగా పేర్కొన్నాడు. 'బ్రేవ్ బాల్ ఈజ్ బాక్సాఫీస్'అని ట్వీట్ చేశాడు. అతని ఫియర్‌లెస్ గేమ్ అమోఘమని, అద్భుతమైన సినిమాను చూసినట్లుందని పేర్కొన్నాడు. డెవాల్డ్ బ్రెవిస్ తన విధ్వంసకర బ్యాటింగ్‌తో మ్యాచ్‌ను తమవైపు మలుపు తిప్పాడు. 5 భారీ సిక్స్‌లతో భారత బౌలర్లకు చుక్కలు చూపించాడు.







# చిత్రపరిశ్రమలో ఒడుదొడుకులు సహజం

**నటి రకుల్ ప్రీత్ సింగ్ వ్యాఖ్య**




చిత్రపరిశ్రమలో ఒడుదొడుకులు సహజమని నటి రకుల్ ప్రీత్ సింగ్ అన్నారు. సినిమా అన్నాక విజయాలు, అపజయాలు..నష్టాలు, లాభాలు కూడా సహజమని అన్నారు. తన భర్త జాకీ భగ్నానీ దివాలా తీశారంటూ ఇటీవల వచ్చిన వార్తలపై ఆమె స్పందించారు. కంపెనీ మూసివేశారనే వార్తలను ఖండించారు. ఆ సమయంలో మీడియాలో వచ్చిన రూమర్స్ గురించి ప్రస్తావించారు. క్లిక్స్ కోసం ఏమైనా రాసే సంస్కృతికి అలవాటు పడ్డారు. వాస్తవానికి, ఆ వార్తలకు చాలా వ్యత్యాసం ఉంటుంది. నాకు నిజానిజాలు అన్నీ తెలుసు కాబట్టి నేను వాటిని పట్టించుకోలేదు. పరిశ్ర మలో భాగమైనప్పుడు కొన్ని విషయాల గురించి మౌనంగా ఉండడమే మంచిది. సమయం వచ్చేవరకూ ప్రజలకు అసలు నిజమేమిటనేది తెలి యదు. జాకీ భగ్నానీపై వార్తలు వచ్చినప్పుడు అతడు ఎన్ని సవాళ్లు ఎదు ర్కొన్నాడో నేను దగ్గర నుంచి చూశాను. కంపెనీ మూసేశారని రాశారు. అతడు నిర్మాతగా వ్యవహరించిన మూడు సినిమాలు ఆదరణ సొంతం చేసుకోలేదన్నమాట వాస్తవమే. కానీ, కంపెనీ మూసివేయలేదు. ఆర్థికంగా చాలా నష్టపోయాం. ఇండస్ట్రీలోని ప్రతి నిర్మాతకు అలా జరుగుతుంది. ఒకనొక సమయంలో అమితాబ్‌బచ్చన్‌కు కూడా ఇలానే జరిగింది. ఎదుగుతున్న సమయంలో ఇదంతా ఒక దశ అని రకుల్ అన్నారు. బాలీవుడ్ నటులు అక్షయ్‌కుమార్ (ం÷ఖబరజా ఐబీపజీస), టైగర్ ష్రాఫ్ ప్రధాన పాత్రల్లో నటించిన చిత్రం 'బడే మియా.. ఛోటే మియా'. భారీ తారాగణంతో రూపొందిన ఈ సినిమా అనుకున్న స్థాయిలో విజయాన్ని అందుకోలేకపోయింది. దీంతో ఈ సినిమా నిర్మాత, రకుల్ ప్రీత్ సింగ్ భర్త జాకీ భగ్నానీ దివాలా తీశారంటూ గతంలో వార్తలు వచ్చాయి.

# రష్మిక-విజయ్ డెస్టినేషన్ వెడ్డింగ్

**పెళ్లి ఎప్పుడో ఇప్పుడే చెప్పలేనన్న క్యూట్ రష్మిక**

టాలీవుడ్ క్యూట్ కపుల్ విజయ్ దేవరకొండ -రష్మిక మందన్న వివాహంపై గత కొన్ని రోజులుగ వాడి వేడి చర్చ నడుస్తోంది. వచ్చే ఏడాది ఫిబ్రవరిలో రాజస్థాన్‌లోని ఉదయపూర్ ప్యాలెస్‌లో వీరి పెళ్లి జరగనుందని ప్రచారం జోరుగా సాగుతోంది. ఇటీవలే రష్మిక అక్కడి ఏర్పాట్లను పర్యవేక్షించిందన్న సమాచారం బయటకు రావడంతో ఈ రూమర్స్ మరింత వేగం పుంజుకున్నాయి. అయితే ఇప్పటి వరకు ఈ వార్తలపై ఇద్దరు నటుల తరఫున ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడలేదు. ఈ నేపథ్యంలో ఓ హాలీవుడ్ మీడియాకు ఇచ్చిన తాజా ఇంటర్వ్యూలో రష్మిక తన వివాహ వార్తలపై మొదటిసారి స్పందించింది. రూమర్స్‌ను ఖండించలేనని, ప్రస్తుతం మాత్రం ఏ విషయాన్నీ ధ్రువీకరించలేనని చెప్పింది. తన పెళ్లి గురించి ఎప్పుడు మాట్లాడాలో, వివరాలు ఎప్పుడు షేర్ చేసుకోవాలో అనే విషయం తనకే తెలుసని, సరైన సమయానికి అందరితో పంచుకుంటానని రష్మిక స్పష్టం చేసింది. ఇప్పుడే ఏ వివరాలూ చెప్పలేనని రష్మిక చేసిన వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. విజయ్?రష్మికలు ఇప్పటి వరకు ఎంగేజ్మెంట్ ఫోటో కాని, అధికారిక అనౌన్స్‌మెంట్ చేయకపోవడంతో, ఇద్దరూ ప్రత్యేకంగా ఏదో ప్లాన్ చేస్తున్నారన్న చర్చ నడుస్తోంది. ఎప్పుడు అధికారిక సమాచారం వస్తుందోనని నెటిజన్స్ ఆసక్తిగా చూస్తున్నారు. గీత గోవిందంతో హిట్ కాంబినేషన్‌గా నిలిచిన విజయ్-రష్మిక, ఆ తర్వాత డియర్ కామ్రేడ్‌లో కూడా అదే కెమిస్ట్రీని కొనసాగించారు. ప్రస్తుతం రాహుల్ సాంకృత్యాన్ దర్శకత్వంలో మరో సినిమాకు జోడీగా నటించనున్నట్టు వార్తలు వస్తున్నాయి., రీల్ లైఫ్ కపుల్‌గా ప్రారంభమైన వారి బంధం ఇప్పుడు రియల్ లైఫ్ వరకూ వెళ్తోందన్న ఊహాగానాలు టాలీవుడ్‌లో హాట్ టాపిక్‌గా మారాయి. మరి దీనిపై ఎప్పుడు క్లారిటీ ఇస్తారనేది చూడాలి. ఇక రష్మిక కెరియర్ ఇప్పుడు ఫుల్ స్వింగ్‌లో ఉంది. తెలుగు, తమిళం, హిందీ భాషలలో సినిమాలు చేస్తూ సూపర్ హిట్స్ అందుకుంటుంది. నేషనల్ క్రష్ కాస్త ఇప్పుడు వరల్డ్ క్రష్‌గా మారుతుంది అంటూ ఆమె అభిమానులు కామెంట్స్ చేస్తున్నారు.







# మనశంకరవరప్రసాద్ నుంచి మరో పాట

**8న విడుదలకు చిత్రబృందం సన్నాహాలు**

అగ్ర కథానాయకుడు మెగాస్టార్ చిరంజీవి నటిస్తున్న 'మన శంకరవర ప్రసాద్' చిత్రం నుంచి తాజాగా రెండో పాట విడుదల తేదీ ఖరారైంది. ఇప్పటికే విడుదలైన మొదటి పాట 'మీసాల పిల్ల' భారీ విజయాన్ని సాధించి ప్రేక్షకులను ఉర్రూతలూగిస్తున్న నేపథ్యంలో చిత్ర బృందం తదుపరి పాట అప్‌డేట్‌తో అభిమానుల్లో మరింత ఉత్సాహాన్ని నింపుతోంది. 'శశిరేఖ' అనే పేరుతో రాబోతున్న ఈ రెండో పాట డిసెంబర్ 8న విడుదల కాబోతున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. ఈ పాటకు సంబంధించిన ప్రోమో డిసెంబర్ 6న విడుదల చేయనున్నట్లు తెలిపింది. ఈ సినిమాకు అనిల్ రావిపూడి దర్శకత్వం వహిస్తుండగా.. మెగాస్టార్ చిరంజీవితో పాటు విక్టరీ వెంకటేశ్, నయనతార, కేథరిన్ థ్రెసా వంటి అగ్ర తారలు నటిస్తున్నారు. ఈ చిత్రాన్ని సాహు గారపాటి, సుష్మిత కొణిదెల, వి. హరికృష్ణ సంయుక్తంగా నిర్మిస్తున్నారు.

# బాహుబలి కోసం జపాన్‌కు ప్రభాస్

**స్పిరిట్ షూట్‌కు తాత్కాలిక బ్రేక్**



గ్లోబల్ స్టార్ ప్రభాస్ ప్రస్తుతం బ్యాక్ టు బ్యాక్ సినిమాల్లో నటిస్తున్నాడు. ముందుగా ప్రకటించిన ప్రకారం జపాన్‌లో బాహుబలి : ది ఎపిక్ స్పెషల్ ప్రీమియర్‌కు హాజరు కావాల్సి ఉంది. ఈ నేపథ్యంలో ప్రభాస్ గురువారం జపాన్‌కు వెళ్లాడు. ఈవెంట్‌కు బాహుబలి ఫ్రాంచైజీ నిర్మాత శోభు యార్లగడ్డ కూడా హాజరు కానున్నారు. బాహుబలి : ది ఎపిక్ జపాన్‌లో డిసెంబర్ 12న గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ మేరకు మేకర్స్ డిసెంబర్ 5, 6వ తేదీల్లో స్పెషల్ ప్రీమియర్స్ ఏర్పాటు చేశారు. ప్రభాస్ కల్కి 2898 ఏడీ ప్రమోషన్స్ టైంలో జపాన్‌లో తాను కలవలేకపోయిన అభిమానులను కలుస్తానని హామీనిచ్చాడని తెలిసిందే. వారికిచ్చిన మాట ప్రకారం జపాన్‌లో అభిమానులతో చిట్‌చాట్ చేయనున్నాడు. ఇదిలా ఉంటే యానిమల్ డైరెక్టర్ సందీప్ రెడ్డి వంగా ఇప్పటికే షూటింగ్ మొదలు పెట్టిన విషయం తెలిసిందే. ప్రభాస్, తృప్తి డిమ్రిపై వచ్చే కొన్ని సన్నివేశాలను కూడా ఇటీవలే షూట్ చేశారు. షూటింగ్ నుంచి చిన్న బ్రేక్ తీసుకున్న ప్రభాస్ జపాన్ టూర్ అయిపోగానే మళ్లీ స్పిరిట్ షూట్‌తో బిజీగా కానున్నాడు. టాలీవుడ్ డైరెక్టర్ మారుతి-ప్రభాస్ కాంబోలో రాజాసాబ్ వస్తుందని తెలిసిందే. హార్రర్ కామెడీ జోనర్‌లో వస్తోన్న ఈ చిత్రాన్ని సంక్రాంతి కానుకగా 2026 జనవరి 9న విడుదల చేయనున్నారు. ఇప్పటికే ప్రమోషన్స్‌లో భాగంగా లాంచ్ చేసిన పోస్టర్లు, టీజర్లు, ట్రైలర్స్‌కు మంచి స్పందన వస్తోంది.

# ప్రముఖ నిర్మాత శరవణన్ మృతి

**నివాళి అర్పించిన పలువురు ప్రముఖులు**







ప్రముఖ కోలీవుడ్ నిర్మాత, ఏవీఎం నిర్మాణ సంస్థ అధినేత ఏవీఎం శరవణన్ (85) కన్నుమూశారు. చెన్నైలోని ఆయన నివాసంలో గురువారం తుదిశ్వాస విడిచారు. తమిళ్, తెలుగు, మలయాళం, హిందీ భాషల్లో శరవణన్ పలు హిట్ చిత్రాలను నిర్మించి గుర్తింపుతెచ్చుకున్నారు. ఏవీఎం బ్యానర్‌పై మొత్తం 300 సినిమాలకు పైగా నిర్మించారు. తెలుగులో 'సంసారం ఒక చదరంగం', 'ఆ ఒక్కటీ అడక్కు', 'మెరుపు కలలు', 'జెమిని', 'శివాజీ' వంటి సినిమాలను అందించారు. శరవణన్ మృతితో చిత్ర పరిశ్రమలో విషాదం నెలకొంది. ప్రముఖులు ఆయనకు నివాళులర్పిస్తున్నారు. ఏవీఎం నిర్మాణ సంస్థ అధినేత శరవణన్ భౌతిక కాయానికి నివాళులర్పిస్తూ నటుడు సూర్య భావోద్వేగానికి గురయ్యారు. ఆయనతో ఉన్న అనుబంధాన్ని గుర్తుచేసుకుంటూ కంటతడి పెట్టుకున్నారు. తమిళనాడు సీఎం స్టాలిన్, రజనీకాంత్, సూర్య తండ్రి శివకుమార్ తదితరులు నిర్మాత భౌతిక కాయానికి నివాళులర్పించారు. సూర్య నటించిన 'పెరళగన్' (సుందరాంగుడు), 'వీడొక్కడే' తదితర చిత్రాలు ఏవీఎం ప్రొడక్షన్స్‌లోనే తెరకెక్కాయి. శరవణన్ మృతి పట్ల పలువురు సినీ ప్రముఖులు సోషల్ మీడియా వేదికగా సంతాపం ప్రకటించారు. శరవణన్ ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నానని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. తాను చిన్న వయసులో.. శరవణన్‌ను కలిశానని, ఏవీఎం స్టూడియోస్‌లో ఎన్నో పాఠాలు నేర్చుకున్నానని విశాల్ గుర్తుచేసుకున్నారు.

Editor, Publisher & Owner by Reddy Shekar,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48 SS Printers, (m) mulugu, mulugu. RNI No. TELTEL/2021/86151, E Mail : teenmaardesk@gmail.com, Cell : 9966847463